# మనం ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం | 16 | నవంబర్ | 2023 | పేజీలు : 12






# 17న రాహుల్‌గాంధీ రాక

**– మణుగూరులో కార్నర్ మీటింగ్**
**– కేసీఆర్‌ను చూస్తుంటే జాలేస్తుంది...**
**– మీడియా సమావేశంలో తుమ్మల, పొంగులేటి**

**ఖమ్మం, నవంబర్ 15(మనం బ్యూరో):** ఈ నెల 17న పినపాక నియోజకవర్గం మణుగూరుకు ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ రానున్నారు. అక్కడ జరిగే కార్నర్ మీటింగ్‌లో రాహుల్ గాంధీ ప్రసంగించనున్నారని మాజీ మంత్రి, ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా తుమ్మల మాట్లాడుతూ భారత భవిష్యత్‌కు నాంది ఈ తెలంగాణ ఎన్నికలని, ప్రజలు ధర్మం వైపు నిలబడాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. మార్పు కి నాంది ఖమ్మం కావాలన్నారు. ఏ పార్టీ లో ఉన్నా ఆ పార్టీ కీర్తి ప్రతిష్టల కోసం పార్టీ అభ్యున్నతికి పాల్పడే వాళ్ళం. ముఖ్యమంత్రి కెసీఆర్ ఒకటే స్పీచ్ పది నియోజకవర్గల్లో మాట్లాడుతున్నాడు. మేధావి అయిన కేసీఆర్ స్పీచ్ చూసి జాలి వేస్తుంది. మేము కరకట ధమానులం అయినప్పుడు మా చుట్టూ తిరిగిన ఆయనను ఏమనాలని ప్రశ్నించారు. కెసిఆర్ కు ఖమ్మం లో చాలా ఇచ్చాము. మా ఇద్దరి రాజకీయ జీవితం చుసిన కెసిఆర్ ఇలా మాట్లాడుతుంటే జాలేస్తుందన్నారు. 17 ఉదయం 10 గంటలకు మణుగూరు లో రాహుల్ గాంధీ రోడ్డు షో, అనంతరం కార్నర్ మీటింగ్ ఉంటుందని, సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజులగా తెలంగాణ ప్రజలు స్పష్టంగా పరిశీలిస్తున్నారని, కేసీఆర్, కేటీఆర్ పదే పదే కాంగ్రెస్ పార్టీ వచ్చినట్లయితే అని చెబుతున్నారని, వారికి కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందన్న విషయం తెలుసునని అన్నారు. ఉచిత కరంటు ను కేసీఆర్ కనుగొన్నట్లు, కాంగ్రెస్ కు తెలియనట్లు మాట్లాడుతున్నారన్నారు. సీట్ల కోసం పక్క రాష్ట్రాల చుట్టూ తిరుగుగున్నారు, సీట్లు అమ్ముతున్నారని ఈ మధ్య హరీష్‌రావు అన్నారని, కాంగ్రెస్ పార్టీ కి ప్రజల అండ, బిఆర్ఎస్‌కు డబ్బు అండ ఉందన్నారు. బిఆర్ఎస్ వారు బిర్యాని పెట్టినా, తాము చెట్నీ పెట్టినా మా బువ్వ ను సంతోషంగా తినడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 17న మణుగూరులో రాహుల్ గాంధీ సభ ఉందని, దానిని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్ముడు పోయే రాజకీయాలను చిత్తుగా ఓడించాలి: తమ్మినేని వీరభద్రం...2లో

# ఇక ప్రచార హోరు...

**ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ**
**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 39 మంది ఉపసంహరణ**
**కాంగ్రెస్‌కు తప్పని రెబల్స్ బెడద**



నామినేషన్ ఉపసంహరించుకుని పాయం వెంకటేశ్వర్లుకు మద్దతు తెలిపిన బట్టా విజయ్‌గాంధీ

**ఖమ్మం, నవంబర్ 15(మనం బ్యూరో):** ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ బుధవారం పూర్తయింది. రెండు జిల్లాల నుంచి 267 మంది నామినేషన్లు దాఖలు చేయగా, వారిలో 39 మంది ఉపసంహరించుకున్నారు. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో 134 మంది, భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 95 మంది బరిలో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. భద్రాద్రి జిల్లావ్యాప్తంగా 120 మంది నామినేషన్లు సక్రమంగా ఉండగా వీరిలో 26 మంది, ఖమ్మం జిల్లావ్యాప్తంగా 147మంది నామినేషన్లు సక్రమంగా ఉండగా 13 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.

**పాలేరు నుంచి అత్యధికంగా బరిలో 39 మంది..**

ఉమ్మడి జిల్లా పరిధిలో అత్యధికంగా పాలేరు నియోజకవర్గం నుంచి 39 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఖమ్మం నుంచి 36 మంది, కొత్తగూడెం నుంచి 30 మంది బరిలో ఉన్నారు. సత్తుపల్లి నుంచి 26 మంది, మధిర నుంచి 20 మంది, ఇల్లెందు నుంచి 20 మంది, పినపాక నుంచి 18 మంది, అశ్వారావుపేట నుంచి 14 మంది బరిలో ఉన్నారు. అత్యల్పంగా వైరా, భద్రాచలం నుంచి 13 మంది చొప్పున అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ఘట్టం పూర్తి కావడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఇక ఎన్నికల ప్రచారంపై దృష్టి పెట్టారు.

**కాంగ్రెస్‌కు తప్పని రెబల్స్ బెడద**

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రెబల్స్ బెడద తప్పడం లేదు. పాలేరు నుండి నామినేషన్ వేసిన రామసహాయం మాధవిరెడ్డి, ఇల్లందు నుండి చీమల వెంకటేశ్వర్లు తన నామినేషన్‌నూ ఉపసంహరించుకోలేదు. పినపాక నుండి నామినేషన్ వేసిన బట్టా విజయ్ గాంధీ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ఊపిరి పీల్చుకున్నారు. కాంగ్రెస్ నుండి నామినేషన్ వేసిన ములకలపల్లి జెడ్పీటిసి సున్నం నాగమణి అనంతరం కాలంలో బిఆర్ఎస్‌లో చేరడంతో తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు.

# కంటి ముందు అభ్యర్థి.. ఇంటి ముందు అభివృద్ధి

**–దోచుకోవడం, దాచుకోవడం కాంగ్రెస్ నైజం**
**–బిఆర్ఎస్ నాయకులకు తుమ్మల బెదిరింపు**
**–దమ్ముంటే చేసిన పనులు చెప్పుకుని ఓట్లు అడగండి**
**–బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్**





**ఖమ్మం, నవంబర్ 15(మనం బ్యూరో):** మన కంటి ముందు అభ్యర్థి.. ఇంటి ముందు అభివృద్ధి కనబడుతుంటే వేరే పార్టీలు మనకు అవసరమా అని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం నగరం మామిళ్లగూడెం పెద్ద కూరగాయల మార్కెట్ యార్డ్ నందు ఉదయమే పువ్వాడ అజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూరగాయల వ్యాపారులను, ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన కళ్ళ ముందే జరిగిన అభివృద్ధి కనిపిస్తుంటే వేరే పార్టీలు మనకు అవసరమా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, అభివృద్ధిని కాంక్షించే ప్రభుత్వం మనకు మేలు చేసే ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దోచుకోవడం, దాచుకోవడం, మోసం చేసే పార్టీ అని ధ్వజమెత్తారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను ఇక్కడి నుండి గుర్రాలపాడు కు తీసుకు పోదామని చూసిన వ్యక్తి ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు .ఎలక్షన్స్ వచ్చే సరికి అన్ని అబద్ధాలు.. అసత్యాలు చెబుతూ వెన్నుపోటు రాజకీయాలు చేస్తూ గెలవాలని చూస్తారని వారు ఆరోపించారు. ఇక్కడ పెద్ద మార్కెట్ ను ఇక్కడి నుండి తరలిస్తారని కొందరు స్వార్థ పరులు తమ రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తున్నారని, ఇక్కడ నుండి మార్కెట్ ఎక్కడికి వెళ్ళాదు అని స్పష్టం చేశారు. పాతవి ఎలా ఉన్నా వ్యవస్థలు అలానే కొనసాగుతాయని, ఏవీ ఇక్కడి నుండి తరలించడం జరగదు.. ఇంకా కొత్త వి వస్తవి తప్పితే పాతవి పోవు అని అన్నారు. మార్కెట్ స్థానంలో డిపో పెడతారు అని అసత్య ఆరోపణలు ప్రజలు నమ్మొద్దు అని స్పష్టం చేశారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఎలాగైనా చూస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను రాత్రి వేళల్లో ఫోన్ లు చేసి బెదిరిస్తున్నారని, మీరు వ్యాపారాలు ఎలా చేస్తావో చూస్తా అంటూ కాంగ్రెస్ అభ్యర్థి బెదిరింపులకు దిగడం చూస్తుంటే ఓటమి ని ముందే గ్రహించినట్లు కనిపిస్తోందన్నారు. మీరు ఎవరిని ఏమీ చెయ్యలేరు.. దమ్ముంటే ప్రజల కు మీరు చేసిన పనులు వివరించి గెలవండి.. అంతే కానీ బెదిరిస్తే బెదరడానికి ఇక్కడ ఎవ్వరు లేరు.. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.ప్రజలు వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ కారు గుర్తు పై తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# అమ్ముడు పోయే రాజకీయాలను చిత్తుగా ఓడించాలి

## రంగులు మార్చి రాజకీయాలు అవసరమా?
## జనం కోసం నికరంగా నిలిచే వారిని గెలిపించాలి
## పాలేరులో ఎర్రజెండా ఎగరటం ఖాయం
## సిపిఎం పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం



**నేలకొండపల్లి, నవంబర్ 15(మనం న్యూస్):** ఈనెల 30వ తేదీన పాలేరులో జరుగుతున్న ఎన్నికల్లో డబ్బులకు, కాంట్రాక్టులకు అమ్ముడు పోయే నాయకులను, రాజకీయాలను చిత్తుగా ఓడించాలని సిపిఐ(ఎం) పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం మండలంలోని కోరట్లగూడెం, కోనాయిగూడెం, ఆరెగూడెం, ఆచర్లగూడెం, గువ్వలగూడెం, ముజ్జుగూడెం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలతో తమ్మినేనికి ఎదురేగి మహిళలు మంగళహారతులు, పూలమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ధన బలానికి జన బలానికి మధ్య పోటీ జరుగుతుందన్నారు. ఒకవైపు అధికార దాహంతో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ వైపు రంగులు మార్చే కార్పొరేట్ నాయకులు పోటీలో ఉండగా, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు తమ్మినేని సుబ్బయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకొని చిన్ననాటి నుండే ఎర్రజెండాపై విశ్వాసంతో గత 50 ఏళ్లుగా కష్టజీవుల కోసం నిజాయితీగా అహర్నిశలు కృషి చేస్తున్న తాను పోటీ చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలతో పరిచయం లేని కొంతమంది కార్పొరేట్ శక్తులు కాంట్రాక్టు పనులు పెంచుకోవడం కోసం సంపాదించిన ఆస్తులు కాపాడుకోవడం కోసం రాజకీయాలలో చేరి స్వచ్ఛమైన రాజకీయాలను కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. స్వార్థ యోజనాల కోసం అధికార దాహంతో పూటకో పార్టీ మారుతూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ వ్యక్తులు చట్టసభలకు వెళ్తే ప్రజల ప్రయోజనాలు దెబ్బతింటాయన్నారు. అసెంబ్లీలో ఏనాడు ప్రజా సమస్యలపై చర్చ పెట్టని వారు, అవకాశవాదం డబ్బు మదం అహంకారంతో రంగులు మార్చే రాజకీయాలు మనకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. అను నిత్యం పేదల వెన్నంటే ఉంటూ కష్టజీవులు పరిష్కారం కోసం జిల్లాలో దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణంతో సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో వేల కిలోమీటర్లు పాదయాత్రలు చేసిన తాను చట్టసభలకు వెళ్లడం ద్వారానే ప్రయోజనం ఉంటుందనే విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. పాలేరు ఎన్నికల్లో అవకాశవాద, కార్పొరేట్ వ్యక్తులు పోటీ చేస్తున్నారని, వారు గతంలో ఏ పార్టీలో ఉన్నారో, నేడు ఏ పార్టీ తరపున పోటీ చేస్తున్నారో, రేపు మరే పార్టీలోకి చేరతారో ప్రజలు గమనించాలన్నారు. వారు ఎప్పుడూ అధికారం ఎటువైపు ఉంటే అటువైపే వారి రాజకీయాలు కొనసాగుతాయన్నారు. రాజకీయాలతో సంబంధం లేని ఏనాడు ప్రజా సమస్యల గురించి పట్టించుకోని కార్పొరేట్ వ్యక్తులను జనం సమస్యలు మరచి నిద్రపోయే వ్యక్తులకు ఓటు అనే ఆయుధాన్ని ఇవ్వడం వల్ల ప్రయోజనం శూన్యమన్నారు. జనం వెన్నంటే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలుస్తున్న తనకు ఓటు వేసి గెలిపించడం ద్వారా చట్టసభలలో ప్రజావాణి వినిపిస్తానన్నారు. రాజకీయాలంటేనే పరిచయం లేని వ్యక్తి 2014లో సిపిఎం దయతో ఎంపీగా ఎన్నికై డబ్బు అహంకారంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ సీట్లను గెలిచి తీరుతానని శబదాలు చేసే వ్యక్తి, ముందు తన గెలుపు సంగతి ఏంటో గ్రహించుకోవాలన్నారు. పాలేరు ప్రజలు చాలా చైతన్యవంతమైన వారని నీ ఊసరవెల్లి రాజకీయాలను ఇక్కడ సాగనివ్వరన్నారు. 2004లో ఖమ్మం నియోజకవర్గంలో జరిగిన ఫలితాల మాదిరిగా పాలేరులో రానున్న ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరటం ఖాయమన్నారు. రాష్ట్రంలో హంగు వస్తుందని బిజెపి కలలు కంటుందని జంపు జిలానీలతో అధికారం చేపడతామన్న ఆశలు నెరవేరవేరన్నారు. 70 ఏళ్ల కాంగ్రెస్ చరిత్రలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఇట్లాంటి జంపు జిలానీలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్పొరేట్లను గెలిపిస్తే వారి కాంట్రాక్టులు స్వార్థ ప్రయోజనాలకు పదవులను వాడుకుంటారన్నారు. పార్టీ విధానాలు సిద్ధాంత పరంగా చరిత్ర కలిగిన ప్రజా సమస్యలపై సమగ్రమైన అవగాహన కలిగిన తన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం కార్పొరేట్ల పరం కాకుండా రక్షించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. తమ్మినేని ప్రతి ఓటరు మదిలో నిత్యం మెదిలే వ్యక్తి అన్నారు. ప్రజా సమస్యలపై సమగ్రమైన అవగాహన కలిగి జిల్లా సమగ్ర అభివృద్ధికై ఐదు నెలలపాటు పాదయాత్రలు చేయడమే కాక దళిత వాడల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్రలు చేశారన్నారు. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు పేరుతో డిజైన్ చేసి దాని సాధన కోసం వేల కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేసి ప్రజల మనసులను గెలుచుకున్నారన్నారు అటువంటి వ్యక్తి చట్టసభలలో ఉండడం ద్వారా పేదలకు న్యాయం జరుగుతుందన్నారు తమ్మినేని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ప్రజలు అత్యధిక ఓట్లేసి గెలిపించాలని కోరారు జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు, పగిడికత్తుల నాగేశ్వరరావు రాసాల కనకయ్య, కట్టెకోల వెంకన్న బెల్లం లక్ష్మి, దుగ్గి వెంకటేశ్వర్లు, సిరికొండ ఉమామహేశ్వరి మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ ఎడ్ల తిరుపతిరావు, శీలం అప్పారావు, డేగల వెంకటేశ్వరరావు సిరికొండ నాగేశ్వరరావు గురజాల వెంకటేశ్వర్లు మారుతి సూర్యనారాయణ దండా సూర్యనారాయణ నున్న మధుసూదన్ మేగడ లింగరాజు అమరబోయిన బిక్షం బోయినపల్లి కొండలరావు సిరికొండ వెంకట్రావమ్మ గాదే వెంకటేశ్వర్లు గురజాల ఉపేందర్ రావ్ బొడ్డు మధు సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒకప్పుడు ఎట్లుండే ఖమ్మం..
# ఇప్పుడు ఎట్లుంది.. ఖమ్మం..
### బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, నవంబర్ 15(మనం న్యూస్):** కనీస సౌకర్యాలు కూడా కరువైన ఖమ్మం ఒకప్పుడు ఎట్లుండే.. నేడు అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేసిన ఖమ్మం ఇప్పుడు ఎట్లుంది అని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరంలోని 46, 47, 48వ డివిజన్ నందు బిఆర్ఎస్ శ్రేణులు అధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో ద్వారా పువ్వాడ ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు, ఆశీర్వాదాలు, ముస్లిం సోదరులు దత్తి లు కట్టి విజయోత్సవ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం ప్రజల ఆకాంక్ష మేరకు డివిజన్ లో కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, కోట్ల రూపాయల నిధులు పారించి ముఖ్యంగా రోడ్లు, డ్రైన్ లు వేశామని అన్నారు.ఒకప్పుడు ఇవన్నీ ఉన్నాయా ఖమ్మంలో.. ఏక్కడ చెత్త, మురుగు లేకుండా పారిశుధ్య వ్యవస్థను పటిష్టంగా అమలు చేసి క్లీన్ ఖమ్మంగా తీర్చిదిద్దినం అని అన్నారు.త్రాగునీటి కోసం ప్రజలు ప్రతి రోజు ట్యాంకర్ లపై ఆధారపడ్డ పరిస్థితులు గుర్తు చేసుకోవాలని, నేడు ఆ సమస్య ఉందా..? అని ప్రశ్నించారు.మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగు నేటి ఎద్దడికి శాశ్వత చెక్ పెట్టి ఇంటింటికి నల్లాల ద్వారా శుద్ధి చేసిన త్రాగునీరు అందించామని అన్నారు. ఖమ్మం నగరంలో 3 పబ్లిక్ టాయిలెట్స్ ఉంటే నేను ఎమ్మెల్యే అయినంక 24 పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం. నీ హయాంలో 25వేల నల్లా కనెక్షన్స్ ఉంటే ఇపుడు 75 వేలకు పెంచినం.ఖమ్మం నగరంలో ప్రతి అంతర్గత రొడ్లలో సీసీ రోడ్లు వేసిన.. ఇంటి నుండి బయట అడుగు పెడితే సీసీ రోడ్లు కనిపిస్తున్నాయి కదా..ఒకప్పుడు ఖమ్మం నగరంలో 2వేలు ఉన్న గజం నెండు 20వేలకు పెరిగింది. అందుకు కారణం మనం చేసిన అభివృద్దే.. ప్రజల ఆదాయం పెరిగింది, సంపద పెరిగింది..ఖమ్మం నగరం ఇంకా అభివృద్ధి చెందుతుంది. రాబోయే రోజుల్లో హైద్రాబాద్ తరువాత ఖమ్మం నగరం అంత అభివృద్ధి జరుగుతుంది.ఇవన్నీ మనం సాధించుకున్న ప్రగతికి నిదర్శనమని మళ్ళీ ఇవన్నీ ఇలానే కొనసాగాలంటే కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## గారెలు వేసి..క్షవరం కత్తెర పట్టి..
### – పొంగులేటి శీనన్న భారీ మెజారిటీని కోరుతూ
### కొండాపురంలో ప్రసాద్ రెడ్డి వినూత్న అభ్యర్థన



**ఖమ్మం రూరల్, నవంబర్ 15(మనం న్యూస్):** 'అక్కా.. వ్యాపారం ఎలా నడుస్తోంది. బాగున్నారా. ' అంటూ కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి.. కొండాపురంలో టిఫిన్ సెంటర్ నిర్వాహకురాలు అంబాల సావిత్రిని ఆరా తీశారు. స్వయంగా కడాయిలో గారెలు కాల్చి ఆకట్టుకున్నారు. పాలేరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, హస్తం గుర్తుపై ఓటెయ్యాలని అభ్యర్థించారు. అలాగే అక్కడి ఓ కటింగ్ షాపులోకి వెళ్లి క్షవరం కత్తెర చేతబట్టి.. గిరాకీ వివరాలు తెలుసుకున్నారు. మీ శీనన్న అండగా ఉంటారని అభయమిచ్చారు.



# తెలంగాణ అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలి.. కేసీఆర్ కు భట్టి సవాల్

- సెక్రటేరియట్ కి రాని... ప్రగతి భవన్ వీడని కెసిఆర్ సీఎంగా అవసరమా?
- కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల హామీలను 10ఏండ్లుగా అమలు చేయాలన్న సోయి ఎందుకు లేదు
- తెలంగాణ అభివృద్ధికి అడ్డుగా ఉన్న బిఆర్ఎస్ ను గద్దె దింపుదాం
- బిఆర్ఎస్, సీపీఎంల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరిక
- ఎన్నికల ప్రచారంలో భట్టికి జై కొట్టిన ఎరుపాలెం ప్రజలు



**మధిర,నవంబర్15(మనం న్యూస్) :** పది సంవత్సరాలు అధికారంలో ఉండి తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏంటో సీఎం కేసీఆర్ శ్వేత పత్రం విడుదల చేయాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సీఎం కేసీఆర్ కు సవాల్ విసిరారు. బుధవారం ఎర్రుపాలెం మండలంలోని ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ, తెల్ల పాలెం, బంజారా, పెద్ద గోపవరం, కందిరిక, బనిగండ్లపాడు, బుచ్చిరెడ్డిపాలెం, నరసింహపురం, కాచవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం టిఆర్ఎస్ పార్టీలకు చెందిన మండల నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రచార సభలలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలకులు దోపిడీ చేసి తిన్నటువంటి సొమ్మును కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కక్కిస్తామని, దోపిడి అరికడతామని అన్నారు. బీఆర్ఎస్ పరిపాలన నలిగిపోతున్న తెలంగాణ ప్రజలకు విముక్తి కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏంటో కేసీఆర్ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్లు కేసీఆర్ కి అధికారం ఇస్తే ఏం చేసిండు? ప్రజా సంపదను దోచుకున్నాడు, దాచుకున్నారని విమర్శించారు.ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రగతిభవన్ వీడడు, సెక్రటేరియట్ కి రానటువంటి సీఎం కేసీఆర్ మనకు అవసరమా? ప్రజలు ఆలోచన చేయాలన్నారు.సీఎం కేసీఆర్ మాదిరిగా ఫామ్ హౌస్ లో పడుకోలేదని. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల్లో తిరిగాననని చెప్పారు.ప్రతిపక్ష నాయకుడిగా ఐదు సంవత్సరాలు రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ ప్రజల్లోనే ఉన్నానని, కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఎప్పుడైనా ప్రజల్లో కనిపించారా? అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తెలంగాణలో పీపుల్స్ ప్రభుత్వం తీసుకురావడానికి ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నాలుగు నెలలు ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా మండుటెండల్లో పాదయాత్ర చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా ఐదేండ్లు పోరాటం చేశానని చెప్పారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు పదేండ్లు అధికారంలో ఉన్న మీకు అమలు చేయాలన్న సోయి ఎందుకు రాలేదని ఎద్దేవా చేశారు.ఇల్లు, ఇంటి స్థలం, ఫీజు రియంబర్స్మెంట్, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, ప్రాజెక్టు కట్టి నీళ్ళు ఇచ్చారా? కరెంటు ఇచ్చారా? పది సంవత్సరాలుగా తెలంగాణకు ఏం చేశారు? అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుగా బిఆర్ఎస్ పరిపాలన మారిందని అన్నారు. 10 సంవత్సరాల బడ్జెట్, అప్పు చేసి తెచ్చిన 5 లక్షల కోట్ల రూపాయలను బిఆర్ఎస్ పాలకులు దోపిడీ చేశారని దుయ్యబట్టారు.దొరల తెలంగాణ వద్దు ప్రజల తెలంగాణ తెచ్చుకుందామన్నారు. ప్రజల సంపద ప్రజలకి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు.ఫామ్ హౌస్ కే పరిమితమైన వ్యక్తికి ప్రజల సమస్యలు ఎలా తెలుస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మిగులు బడ్జెట్తో ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని అన్నారు. కానీ కేసీఆర్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు దిశగా కాంగ్రెస్ ఉందని తెలిపారు. రాష్ట్రం సంపదను పదికొక్కుల్లా దోచుకొని కాంగ్రెస్ పార్టీ ని విమర్శించడానికి సిగ్గుండాలని విమర్శించారు. ప్రజల పక్షాన పోరాడేందుకే రాష్ట్రంలో తిరిగానని అన్నారు. సంపద కలిగిన రాష్ట్ర కనుక 6 గ్యారంటీలు ప్రకటించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజల కోసం అలోచన చేసే.. కాంగ్రెస్ పార్టీ అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ,అభివృద్ధి పథకాలు తిరిగి అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ,అభివృద్ధి పథకాలు తిరిగి అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ తెలంగాణలో గెలవడం ఖాయమని తెలిపారు. ఎవరు ఏం చేసినా కాంగ్రెస్ తెలంగాణ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మేము అధికారంలో ఉన్నప్పుడు ఎర్రుపాలెం మండలంలో నిధులు పారించామన్నారు. మేము అధికారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో తెల్ల పాలెం నుంచి జమలాపురం వరకు రోడ్డును వేయిస్తామని హామీ ఇచ్చారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్



**ఏన్కూరు, నవంబర్ 15(మనం న్యూస్):** మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను మధిర, వైరా అసెంబ్లీ ఎన్నికల అబ్జర్వర్ కనరామ్ ఐఏఎస్ పరిశీలించారు. బుధవారం మండల పరిధిలోని ఏన్కూరు, టిఎల్ పేట, బురదరాఘవాపురం, బిఎన్ తండా పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, మంచినీటి వంటి సౌకర్యాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ చెక్ పోస్టును సందర్శించి, రిజిస్టర్లను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ రవిబాబు, ప్రవీణ్, తహసిల్దార్ ఎన్.శేషగిరిరావు, ఎండిఓ టి.కృష్ణ, ఎస్ఐ బాధావత్ రవి, ఆర్ఐ నవీన్, బిఎల్ఓలు పి.శ్రీనివాస్, ఎం.అరుణ, వై. పద్మ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సాంస్కృతిక పోటీలలో బహుమతులు పొందిన భరత్ స్కూల్ విద్యార్థులు



**మధిర,నవంబర్14(మనం న్యూస్):** మధిర పట్టణంలోని రామభక్త సీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన జాతీయ స్థాయి సాంస్కృతిక పోటీలలో మధిర పట్టణానికి చెందిన భరత కిడ్స్ అండ్ టెక్నో స్కూల్ విద్యార్థులు జానపద,కూచిపూడి, భరత నాట్యం,నీసత్తా చాటుకో,ఏక పాత్రాభినయం,విచిత్ర వేషాల విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రధమ,ద్వితీయ,తృతీయ,చతుర్ధ,పంచమ బహుమతులు సాధించారు.ఈ సందర్భంగా భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత,వెంకటరెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి,స్రవంతి,రాజేశ్వరి,నాగరాజు,అజిమ్ ,పాషా,గణేష్,రమేష్,శశికళ,హెప్సిబా,విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుపై ఓటేసి.. పొంగులేటిని ఆశీర్వదించాలి

- ఇంటింట ప్రచారంలో పొంగులేటి శ్రీలక్ష్మి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం రూరల్, నవంబర్ 15(మనం న్యూస్):** సిపిఐ పార్టీ బలపరిచిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపుకై పొంగులేటి శ్రీలక్ష్మి, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ బుధవారం విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. అందులో భాగంగా రాఘవేంద్ర నగర్, సత్యనారాయణపురం, ఆదిత్య నగర్లలో ఇంటింటి ప్రచారాన్ని చేశారు. కాంగ్రెస్ పార్టీ అందించనున్న ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ప్రతులను అందజేశారు. మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తొలుత ఆయా ప్రాంతాలకు వచ్చిన పొంగులేటి శ్రీ విజయలక్ష్మి కి సిపిఐ, కాంగ్రెస్ శ్రేణులు పూలు, డప్పు సప్పుళ్ళతో పండుగ వాతావరణం లో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వి ఏ డెవలపర్స్ అధినేత గరికపాటి ఆంజనేయ ప్రసాద్ , సిపిఐ నాయకులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, కొనకటి రామకృష్ణారెడ్డి ,గూడ బాబు రెడ్డి ,చిదుముల బాబు రెడ్డి ,కొలిచలం వెంకటరమణ , పంగా రాంబాబు, మామిడి శ్రీను ,మామిండ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రంజిత్ నాయక్ ,కొనకటి రవీందర్ రెడ్డి ,ఎర్ర రవీందర్ రెడ్డి, చిదుమూల వెంకటరెడ్డి ,తోట విజయ్ రెడ్డి, గోనె హరీష్ రెడ్డి, వైయస్సార్ టిపి నాయకులు తోట చిన్న వెంకటరెడ్డి, తోట చిదుముల పెద వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాములు నాయక్ వాహనం తనిఖీ



**ఏన్కూరు, నవంబర్ 15(మనం న్యూస్):** వైరా బిఆర్ఎస్ ఎమ్మెల్యే రాములు నాయక్ వాహనాన్ని పోలీసులు బుధవారం తనిఖీ చేశారు. తల్లాడ నుండి జూలూరుపాడు వైపు ఎమ్మెల్యే రాములు నాయక్ వెళ్తున్నారు. ఈ క్రమంలో ఏన్కూరు పోలీసు చెక్ పోస్ట్ వద్ద ఎమ్మెల్యే వాహనాన్ని ఎన్నికల విధుల్లో భాగంగా పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పోలీసులకు ఎమ్మెల్యే పూర్తిగా సహకరించారు.

# నాకంటే ఎక్కువ ప్రజలకు సేవ చేస్తాడు

**- మాటలు చెప్పడు కానీ,ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నటువంటి వ్యక్తి మన కందాళ..**
**- ఉన్న ఎమ్మెల్యేల అందరికంటే విభిన్న వ్యక్తి కందాళ..**
**మాజీ మంత్రి సంభాని..**









**కూసుమంచి ,నవంబర్ 15 ( మనం న్యూస్ ) :** బి ఆర్ ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట, వాల్యా తండా, గన్య తండ్లా , లింగరాం తండా ,గురవాయిగూడెం తండా, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల ప్రచార సభలలో మాజీ మంత్రి సంభాన్ చంద్రశేఖర్, పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి ఉపేందర్ రెడ్డి, మాట్లాడుతూ, గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో , పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బందు, బీసీ బందు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిందర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు.కావున ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ,పాలేరు నియోజకవర్గ ఎన్నిక సమన్వయకర్తలు మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి, బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ ,జడ్పిటిసి ఇంటూరి బేబీ, డిసిబి డైరెక్టర్ ఇంటూరు శేఖర్, ఎంపీపీ శ్రీనివాస్ నాయక్ , సోషల్ మీడియా అధ్యక్షుడు బాలకృష్ణ, రైతు సమన్వయ సమితి చైర్మన్ రామసాయం బాలకృష్ణారెడ్డి, జిజ్రావుపేట సర్పంచి పద్మ ,పడిశాల గోపయ్య ,బారిమలసూరు, చాట్ల పరుశురాం ,రామ్ కుమార్. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆసిఫ్ పాషా, ముత్యాల గూడెం ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, సుధా రాణి ,బానోత్ బిక్షం నాయక్, కొక్కిరేణి సీతారాములు ,కొక్కిరేణి వీరస్వామి, తిప్పని అలివేలు, వైస్ ఎంపీపీ పద్మ, వీరారెడ్డి ,కాసాని సైదులు, మోదుగు వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అభ్యర్థి సంపత్ నాయక్ విస్తృత ప్రచారం



**ఏన్కూరు, నవంబర్ 15(మనం న్యూస్):** వైరా శాసనసభ బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంపత్ నాయక్ బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని టిఎల్ పేట, లచ్చగూడెం, బిఆర్ పురం, రాజలింగాల, తిమ్మారావుపేట, ఎర్రబోడుతండా, రాయమాదారం, ఏన్కూరు గ్రామాల్లో ప్రచారం చేశారు. తొలుత టిఎల్ పేట రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంపత్ నాయక్ మాట్లాడుతూ.. జనసేన-బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులకు ఎంతో అవసరమని, గ్లాస్ గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు నల్లబోతుల రమేష్, జనసేన పార్టీ మండల కోఆర్డినేటర్ బొగ్గారపు శివకృష్ణ, నాయకులు నరకుళ్ళ వెంకటేశ్వర్లు, బోల్లి వెంకటేశ్వర్లు, కొవ్వూరి మహేష్, రెంటపల్లి నారాయణ, పసుపులేటి కృష్ణ, పాశం భరత్, అన్నమయ్య, సతీష్, రాజేందర్, వీరభద్రం, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం ముఖచిత్రం మారుస్తా

**- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిధులను వరదల పారిస్తా**
**- జడ్పీ చైర్మన్గా ఐదేళ్లు ఉండి మధిరకు ఏం చేశావు?**
**- ఎర్రుపాలెం ఎన్నికల ప్రచారంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**
**- ఎర్రుపాలెంలో భట్టి ఎన్నికల ప్రచారానికి జననీరాజనం**
**- భట్టి ఎన్నికల ప్రచారానికి గ్రామ గ్రామాన బ్రహ్మరథం పట్టిన ప్రజలు**
**- మంగళ హారతులు పట్టి, వీర తిలకం దిద్ది, ఓట్ల వేస్తామంటూ జై కొట్టిన ఆడబిడ్డలు**
**- భట్టి ఎన్నికల ప్రచారానికి కదిలి వచ్చిన కర్షకులు, కార్మికులు, మహిళలు, యువకులు, విద్యార్థులు**
**- మధిర అభివృద్ధి ప్రధాత భట్టి విక్రమార్కకు జై కొట్టిన ఎర్రుపాలెం**
**- ఎన్నికల ప్రచారంలో దారి పొడవున బంతిపూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్న కార్యకర్తలు**
**- భట్టి విక్రమార్కకు మద్దతు ప్రకటించిన తెలుగుదేశం, సిపిఐ శ్రేణులు**
**సిపిఎం, బిఆరెస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక**
**- భట్టి ఎన్నికల ప్రచారంలో కొనసాగుతున్న చేరికల పర్వం**
**- కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**



**మధిర,నవంబర్15(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎరుపాలెం మండలానికి నిధులను వరదల తీసుకువచ్చి ఎరుపాలెం మొక్క చిత్రాన్ని మార్చుతానని సిఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారంలో ప్రజలకు హామీ ఇచ్చారు. పాలించేవాడిగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మధిరకు నిధులను వరదల తీసుకొచ్చారని ప్రశ్నించే నాయకుడిగా ఉన్నప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం మెడలు వంచి పని చేయించానని చెప్పారు. చింతకాని దళిత మహిళ మరియమ్మ లాకప్ డెత్ కేసు విషయంలో ప్రభుత్వాన్ని గడగడలాడించి దళిత బంధు పథకం తీసుకొచ్చినానని వివరించారు.జడ్పీ చైర్మన్ గా ఉండి కమల్ రాజు ఐదు సంవత్సరాలుగా మధిరకు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు.ప్రజలకు కావలసిన ఇండ్లు, ఇంటి స్థలాలు రేషన్ కార్డు ఇవ్వలేని వారు ఇంటి ముందు వచ్చి కూర్చుంటే ఏంటి? కూర్చోకుంటే ఏంటి? వీళ్ళతో కలిగే ప్రయోజనం ఏమిటన్నది ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మధిరకు నిధులను వరదల పారించాననీ, ఎర్రుపాలెం మండలంలోని జాలుమూడి, కట్టలేరు ప్రాజెక్టులు, బడులు, ఇండ్లు, ఇంటి స్థలాలు, రోడ్లు, మురికి కాలువలు, లైట్లు, ప్రభుత్వ భవన నిర్మాణాలు చేయించానని చెప్పారు.అధికారంలో 5 ఏండ్లు ఉండి మధిర అభివృద్ధికి నిధులు తీసుకురాని వారు ఇప్పుడు గెలిచి ఏం తీసుకొస్తారని నిలదీశారు. బిఆర్ఎస్ పాలకుల మాయమాటలు ఇక చెల్లవని, ప్రజల తిరుగుబాటు మొదలైందన్నారు.

**భట్టికి జై కొట్టిన వ్యవసాయ కూలీలు**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రుపాలెం మండలం బంజరా గ్రామంలో ప్రచారం ముగించుకుని పెద్ద గోపవరం వస్తుండగా పత్తి చేనులో పని చేస్తున్న మహిళలు భట్టి విక్రమార్క ను చూసి చేనులో నుంచి పరుగులు తీస్తూ ప్రచార రథం వద్దకు వచ్చి భట్టికి జై కొట్టారు. బిఆర్ఎస్ పాలనలో 10 ఏండ్లు గా రేషన్ కార్డు, ఇండ్లు, ఇంటి స్థలాలు, కొత్త ఫించన్లు ఇవ్వలేదని వాపోయారు. కాంగ్రెస్ కు ఓట్లు వేస్తాము రేషన్ కార్డు, ఇండ్లు ఇప్పించాలని కోరగా అధికారంలోకి వచ్చిన 3నెలల్లో ఇస్తామని హామీ ఇచ్చారు.

**భట్టి ఎన్నికల ప్రచారంలో కొనసాగుతున్న చేరికల పర్వం**

ఎర్రుపాలెం మండలంలో ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీ కి బిగ్ షాక్ తగిలింది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారంలో చేరికల పర్వం జోరుగా కొనసాగింది. బుధవారం ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ, తెల్ల పాలెం, బంజారా, పెద్ద గోపవరం గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ నాయకులు రేఖ నాగరాజు, బాజీ బాబు, మీసాల వెంకయ్య, దుబాసీ సామేలు, మంద వెంకటేశ్వర్లు, సందిపాము శిఖామణి, గుడేటి నాగేశ్వరరావు, నంద్రు అలెగ్జాండర్, మంద నాగరాజు, తెల్ల పాలెం సిపిఎం పార్టీకి చెందిన నాయకులు ఆవుల శ్రీనివాసరావు, బట్ట వెంకటేశ్వరరావు, సుంకర వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీకి చెందిన పోతుమర్తి శ్రీనివాసరావు, బట్ట వెంకట్రామయ్య, జంగాల నాగరాజు, అయితారి, మాధవరెడ్డి, బండారు వెంకటేశ్వర్లు, బండారు యాలాద్రి కుటుంబ సభ్యులు, పెద్ద గోపవరం బిఆర్ఎస్ నాయకులు గాంధీ నారాయణ రెడ్డి లు వారి పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా భట్టి విక్రమార్క పార్టీలోకి ఆహ్వానించారు.

# మా పాపను ఆదుకోండి...!

- పసిప్రాయంలోనే షుగర్ వ్యాధితో అల్లాడుతున్న చిన్నారి
- ఆర్థిక వ్యవస్థతో ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు
- కూతురి వైద్యం కోసం దాతల వైపు ఎదురుచూపులు





**కల్లూరు నవంబర్ 15( మనం న్యూస్):** అభం శుభం తెలియని ఆరేళ్ల చిన్నారి. అల్లారు ముద్దుగా ఆడుకోవలసిన పసిప్రాయం. తనకు ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. నీరసంతో నడవలేక మంచానికే పరిమితమైన వైనం. ఉన్నట్టుండి తన కూతురు ఆరోగ్యం క్షీణించిపోవడంతో భయాందోళనలతో హాస్పిటల్ వైపు పరుగులు పెట్టిన తల్లిదండ్రులు. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామపంచాయతీకి చెందిన నల్లగట్ల ప్రభాకర్, రమ్య దంపతుల కూతురు నదియ గత ఐదు నెలల క్రితం ఆరోగ్యవంతంగా అందరి పిల్లల ఆడుకుంటూ తిరిగేదని, ఉన్నట్టుండి రోజు రోజుకి ఆరోగ్యం క్షీణించి బక్కచిక్కిపోవడంతో ఏమైందోనని హాస్పిటల్ కి తీసుకెళ్లామని అక్కడ డాక్టర్లు చెప్పిన విషయంతో దిగ్భ్రాం తికి గురయ్యా మని తల్లిదండ్రులు తెలియజేశారు. ఆరు సంవత్సరాల పాపకి 600 షుగర్ ఉందంటే దాదాపు కోమలోకి వెళ్లే స్థితి. ఏకంగా ఇన్సులిన్ వాడే స్టేజి. అసలే రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న కుటుంబం వారిది. పొట్టకూటికోసం చంటి పిల్లలను చంకన వేసుకొని హైదరాబాదులో రోజువారి కూలి పనులు చేసుకుంటున్నారు.తమ బిడ్డ ఆరోగ్య పరిస్థితి బాగ లేకపోవడంతో కూలి చేసి దాచుకున్న డబ్బులు, తెలిసిన వారి దగ్గర చేసిన అప్పుతో వైద్యం చేయించారు. రెండు లక్షల పైనే ఖర్చు చేసినప్పటికీ కూతురి ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో హైదరాబాదులో వైద్యం చేయించలేక స్వగ్రామైన యర్రబోయినపల్లికి వచ్చారు. పక్కనే ఉన్న తిరువూరు ఓ ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించారు. డబ్బులు లేకపోయినా అప్పులు చేసి వైద్యం చేస్తున్నప్పటికీ ఎటువంటి మార్పు లేకపోవడంతో ఆందోళనతో ఉన్న తల్లిదండ్రులకు విజయవాడలో ఓ ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయిస్తే తన కూతురు బాగుపడుతుందని తెలిసిన వారి ద్వారా సమాచారం మేరకు విజయవాడ తీసుకెళ్లి వైద్యం చేయించారు. డాక్టర్లు వైద్యం ప్రారంభించి ఖచ్చితంగా వారానికి ఒకసారి వైద్యం చేయించుకోవాలని సూచించడంతో డబ్బులు లేక ఏం చేయాలనే ఆలోచనతో దిగాలుగా ఉన్నారు. తన కూతుర్ని బ్రతికించుకునే ప్రయత్నంలో తెలిసిన వారి దగ్గర నుండి దాదాపు అందరి దగ్గర అప్పులు చేశారు. అడగడానికి కూడా ఎవరు లేకపోవడంతో వైద్యం చేయించడానికి సతమతమవుతున్నారు. తన కూతురిని ఎవరైనా దాతలు ఆదుకుంటే వారికి రుణపడి ఉంటానని వేడుకుంటున్నారు. డబ్బులు లేక కూతురు ఆరోగ్యాన్ని కాపాడుకోలేని దీన స్థితిలో ఉన్న ఆ తల్లిదండ్రులను అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఆ చిన్నారిని ఆదుకోవాలని వేడుకుందాం....

# హస్తం అందుకుంటున్న కారు నేతలు







బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాపా చంద్రశేఖర్ కాంగ్రెస్లో చేరారు

**కారేపల్లి, నవంబర్ 15 (మనం న్యూస్) :** కారేపల్లి మండలంలో ఒకసారిగా రాజకీయ గాలి కాంగ్రెస్ వైపు వీస్తోంది. బుధవారం మండలంలోని అనేకమంది ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు భాగం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 250 కుటుంబాలు కాంగ్రెస్ కండువాను కప్పుకున్నాయి. ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం లోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి బిఆర్ఎస్ నాయకుడు రెడ్డబోయిన జగ్గయ్య ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు దుబ్బ తండ వద్ద వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్లో చేరారు. పాత కమలాపురం గ్రామానికి చెందిన బిందె రమేష్ ను కాంగ్రెస్ కండువా కప్పి అభ్యర్థి రాందాస్ నాయక్ పార్టీలోకి ఆహ్వానించారు. గేటు కారేపల్లి గ్రామపంచాయతీ ఇద్దరు బిఆర్ఎస్ వార్డు సభ్యులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మండల బిఆర్ఎస్ ఎస్టీసెల్ అధ్యక్షుడు గుగులోతు రమేష్ నాయక్ మంగళవారం సాయంత్రం బిఆర్ఎస్ ఎస్టీసెల్ విభాగానికి రాజీనామా చేశారు. బుధవారం వైరా కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కోమట్ల గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ బిజ్జ రాము గేటు కారేపల్లి గ్రామంలో అభ్యర్థి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాగా సర్పంచ్ బిజ్జ రాము కాంగ్రెస్లో సర్పంచ్ గా ఉండగా, రెండు రోజుల క్రితం టిఆర్ఎస్ లో చేరారు. మళ్లీ తిరిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గాంధీ నగర్ గ్రామానికి చెందిన

# ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ భద్రతను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**మధిర,నవంబర్15(మనం న్యూస్):** శాసనసభ సాధారణ ఎన్నికలలో భాగంగా మధిర మండలం ఖాజీపూరం పాలిటెక్నిక్ కాలేజ్ భవనంలో ఏర్పాటు చేసిన ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అకస్మీకంగా తనిఖీ చేశారు. ఇవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ ద్వారం సీల్, తాళాలను పరిశీలించారు. భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులు పలు సూచనలు చేశారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద 24 గంటలు భద్రత కట్టుదిట్టంగా వుండాలన్నారు.సిసి కెమెరాలను గమనిస్తూ ఉండాలన్నారు. సబ్ డివిజన్ ఏసీపీలు, ఎస్ హెచ్ ఓ లు విధిగా స్ట్రాంగ్ రూమ్ సందర్శించి భద్రతలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

## కందాల ఉపేందర్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రచారంలో పాల్గొన్న ఉపేందర్ రెడ్డి, సతీమణి విజయమ్మ, కూతురు దీప్తి



**తిరుమలాయపాలెం నవంబర్ 15, మనం న్యూస్ :** పాలేరు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి, గెలుపును ఆకాంక్షిస్తూ.. ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి, సతీమణి విజయమ్మ, కూతురు దీప్తి బుధవారం తెట్టెలపాడు కేశ్వాపురం పలు గ్రామాల్లోని ఇంటింటి ప్రచారంలో పాల్గొని గడప గడపకు వాళ్ల పోస్టర్లు అంటిస్తూ విస్తృత ప్రచారం జరిపారు. అనంతరం ఈ నెల 30 వ, తారీకున జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ఉపేందర్ రెడ్డి గెలవాలని ప్రచారంలో భాగంగా గడపగడపకు ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. వివిధ గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలతో నివాళులర్పించారు.ప్రతి గ్రామంలోఉన్న దేవుళ్ళ, దేవతల గుళ్ళలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలేరు నియోజకవర్గం లో ప్రతీ ఒక్కరూ బిఆర్ఎస్, కార్యకర్తలు కారు గుర్తుపై ఓటు వేసి ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ను సీఎం చేస్తూ.. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి,నీ రెండోసారి ఎమ్మెల్యేని చేయాలని వారు అన్నారు. ఉపేందర్ రెడ్డి అభిమానులు ప్రచారంలో అధిక సంఖ్యలో నిమగ్నులు అయ్యారు. జై కందాల అంటూ, కారు గుర్తుకే మన ఓటు అంటూ వారు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో తెట్టెల పాడు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిర్రా కృష్ణయ్య గుంటి పుల్లయ్య బిల్లగిరి ధనుంజయ తొర్రికొండ నాగేశ్వరరావు కోట్ల వెంకన్న దొరికొండ వైకుంఠం ఏపూరి సత్యమయ్య కొండ లక్ష్మీ బాయ్ కానుండ్ల పద్మ వంగూరి దేవకరణ తదితరులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సంభాని చంద్రశేఖర్ మంత్రిగా ఉన్నప్పుడు బట్టికి రాజకీయ ఓనమాలు కూడా తెలియవు

**ముదిగొండ ప్రచారంలో ప్రచార కార్యక్రమంలో లింగాల కమల్ రాజు**



**మధిర/ ముదిగొండ నవంబర్ 15 (మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా ముదిగొండ లో బుధవారం ప్రచారం నిర్వహించారు మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు. సందర్భంగా కమల రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ సీఎల్పీ నేతగా ఉండి బట్టి విక్రమార్క అలా మాట్లాడడానికి సిగ్గుండాలిమరి, ఆయన పోరాటం చేస్తే దళిత బంద్ వచ్చిందటా చాలా హాస్యాస్పదంగా ఉంది. ఇచ్చింది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే,ఎక్కడ చేసిండు ఆయన పోరాటం ఎక్కడన్నా జెండా పట్టుకొని ధర్నా చేసిండా తర్వాత కనీసం నియోజకవర్గ ప్రజలకు కనిపించని ముఖం అతనిది.ఎక్కడన్నా పోలీస్ దెబ్బలు తిన్నాడా ఆయన పై కేసులు అయ్యాయా..ఈయన పోరాటం చేస్తే కేసీఆర్ బయపడ్డాడట..పోరాటం కాదు అసంబ్లీలో మాట్లాడ మంటే మాట్లాడలేకా నక్కలగా నక్కున్నాడు.ఆయనకి ఒకేఒక్క ఆరాటం ఎవరిని తొక్కేయాలా, ఎవరిని మోసం చేయాలా, ఎలా పదవి కొట్టేయలా అనేది.సభాని చంద్రశేఖర్ మంత్రి చేసినప్పుడు ఆయనకు రాజకీయ ఓనమాలు కూడా తెలియదు.ఆయన్ని రకరకాలుగా ఇబ్బందులు పెడితే అక్కడ ఉండలేక వచ్చి అలాంటి వాని ఓడించాలని కంకణం కట్టుకొని ప్రచారం చేస్తున్నారు.అలాంటి వ్యక్తి కావాలా నిరంతరం మీతో ఉండే నేను కావాలా.ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా ముదిగొండ మండలం పమ్మి లో సీఎల్పీ పై ఘాటుగా విమర్శలు చేశారు.

# ప్రచారంలో కదిలిన కాంగ్రెస్ రామ దాసు దండు

- కెసిఆర్ దోచుకుంది.. కాంగ్రెస్ పంచుతుంది
- ప్రజా సమస్యలు తెలిసిన రాజకీయ నాయకుడిని
- కాంగ్రెస్ గాలిలో..కారు ఖతం
- ఆరు గ్యారెంటీలతో ప్రజలందరి సంక్షేమం
- కాంగ్రెస్ అభ్యర్థికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

**కారేపల్లి, నవంబర్ 15 (మనం న్యూస్) :** ఇప్పటివరకు మండలంలో అధికార పార్టీ అభ్యర్థి మాత్రమే కొనసాగింది. కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం బుధవారం ప్రారంభం కావడంతో ఒక్కసారిగా మండలంలో ఎన్నికల వేడి మొదలైంది. మండల పరిధిలోని బోటి తండా చిన్న తండా పాత కమలాపురం కొత్త కమలాపురం దుబ్బ తండా మేకల తండా గంగారం తండా రొట్టెమాకురేవు రేగుల గూడెం అనంతారం తండా గోవింద మాదారం మంగళ్ తండా గుంపెల్ల గూడెం గ్రామాలలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాల రామదాసు నాయక్ ప్రచారం అశేష జనవాహిని మధ్య కాంగ్రెస్ అభ్యర్థి రామదండు ప్రచారాన్ని ప్రారంభించారు మహిళలు హారతులు పట్టి స్వాగతం అనేక చోట్ల టిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలను ప్రజలు అభ్యర్థి దృష్టికి తీసుకుని వెళ్ళగా వాటన్నిటికీ సానుకూలంగా స్పందించి సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన జరిగిన ప్రచార సభల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రతి నెలా మహిళలకు రూ.2,500 వేల పింఛను. కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని మహిళలకువంట గ్యాస్ సిలిండర్ రూ.500కే సరఫరా చేయడంతో పాటు రైతు భరోసా పథకం కింద రైతులకు ప్రతి ఏటా ఎకరానికి రూ. – 15,000 ఆర్థిక సాయంవ్యవసాయ కూలీలకు రూ. 12,000 సాయంవరి ధాన్యంపై క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు : సొంత జాగా ఉన్నవారికి ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షల సా య ం అ వ ం ర వీ ర ం ల కుటుంబాలకు 250 చ. గజాల ఇంటి స్థలం ఇవ్వడంతో పాటుఆదరణ కోల్పోయిన కుటుంబాలకు నెలకు రూ.4,000 చొప్పున పింఛను (ఆసరా తరహాలో). రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు లో చేరారు. గ్రామాల్లో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల చూపుతున్న ఆదరణ మరువలేనిది అన్నారు. పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్ద నుంచి సొమ్మును దోచుకుందని డిసెంబర్ 3 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ దోచుకున్న సొమ్ము అంతా రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పంచుతుందన్నారు. ప్రజా సమస్యలు తెలిసిన నాయకుడిని పదవి ఉన్నా పదవి లేకపోయినా నిరంతరం ప్రజల కోసం పోరాడానని ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో చేసి చూపిస్తాను అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలివీస్తుందని కాంగ్రెస్ దెబ్బకు కారు మొత్తం ఖాళీ అవుతుందన్నారు. ఇటీవల కాలంలో చేరికలు చూస్తుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయంగా కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతో ప్రజలందరి అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, కోటి అప్పారావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీలు బానోతు దేవల నాయక్, బానోత్ పద్మావతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదర వీర ప్రతాప్ (టోనీ), సీనియర్ నాయకులు పరస సనత్ కుమార్, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, నాగండ్ల జగన్, గుగులోత్ శ్రీను, సురేందర్ మనియార్ ,సొసైటీ డైరెక్టర్ హీరోలాల్, బింద రమేష్, ధూళిపాల భాస్కరరావు, బానోత్ రామ్మూర్తి నాయక్, కబీర్, ఈదర చలపతి ,సంతోష్ నాయక్, బానోత్ భావ్ సింగ్, గుడిపూడి తిరుమలరావు, చెరుకూరి వెంకటేశ్వర్లు, తాళ్లూరి అప్పారావు, జక్కుల కుమార్, ధారావత్ భద్రు నాయక్ , భీముడు, మల్లేష్ యాదవ్, బానోత్ చక్రం (వీరన్న), మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, సర్పంచులు ఆదెర్ల స్రవంతి, అజ్మీరా నరేష్, పద్మ మంగ్యా నాయక్, భద్రి, విజయ, పిల్లలమర్రి స్వర్ణ వీరన్న, ఎంపీటీసీలు ఆలోత్ ఈశ్వరి బాయి నందరాజ్ , యువ నాయకురాలు గుగులోత్ నాగవేణి, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.







# ప్రజల బాధలు పట్టని బీఆర్ఎస్, కాంగ్రెస్ లను ఓడించండి

## - సిపిఎం రాష్ట్ర నేత మూడ్ శోభన్



**కారేపల్లి, నవంబర్ 15 (మనం న్యూస్) :** నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) గెలుపుతో ప్రజాపోరాటాలకు బలంను ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ పిలుపునిచ్చారు. బుధవారం కారేపల్లిలో మండలకమిటీ సమావేశం ఉసిరికాయలపల్లిసర్పంచ్ బానోత్ బన్సీలాల్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో మూడు శోభన్ మాట్లాడుతూ పేదలు సమస్యలు, బాధలు పట్టని బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్లు కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారతారన్నారు. ప్రజల పక్షాల, పేదల సమస్యలు, హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న వైరా సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం గెలిపించటం ద్వారా పేదల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంకు పోరాట చరిత్ర ఉందని, పోడు, అనేక ప్రజాసమస్యల పై నిరంతరం పోరాటాలు చేసి జైలు, ప్రభుత్వ నిర్భంధాలను ఎదుర్కొన్నారన్నారు. పేదల కోసం జైలుకెళ్ళిన నాయకుడిని గెలిపించుకోవటం ఎంతైనా అవసరమన్నారు. నియోజవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్లకు ఓటు వేస్తే ఆ ఓటును టోకుగా అమ్ముకుంటారని విమర్శించారు. ఓటు విలువ తెలుసుకోని మన కోసం పోరాడే సీపీఎం గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు దాసరి మల్లయ్య, వజ్జా రామారావు, కే.ఉమావతి, వల్లభినేని మురళి, భూక్యా లక్ష్మన్, ముండ్ల ఏకాంబరం, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సిపిఐ(ఎం)తోనే సాధ్యం: పాలడుగు భాస్కర్




**మధిర,నవంబర్15(మనం న్యూస్)**

:ప్రజల పక్షాన పోరాడే పార్టీ ప్రశ్నించే గొంతు సిపిఐ(ఎం)పార్టీ నేనని , మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే గా అత్యధికఓట్ల మెజార్టీతో గెలిపించాలని, మధిర అసెబ్లి ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ ప్రజలను కోరారు.బుధవారం మధిర పట్టణంలో పట్టణ సెక్రటరీ మండవ ఫణింద్ర కుమారి అధ్యక్షతన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ప్రచారంలో ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నుండి స్టేషన్ రోడ్ , హరిజనవాడ, విజయవాడ రోడ్డు ముస్లిం బజార్ ,యాదవ బజార్, మెయిన్ రోడ్, లడక బజార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ ప్రసంగిస్తూ ప్రజాల తరఫున పోరాడే పార్టీ సిపిఎం పార్టీని, మధిర సమగ్రాభివృద్దే నా ధ్యేయం అని, ఎన్నికల సమయంలో ఓట్ల కోసం డబ్బు సంచులతో వచ్చే వారిని ఓడించి ప్రజాలకోసం పోరాడే తనను గెలిపిస్తే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి చేస్తానని, ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానన్నారు. ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తనను మన గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం పై ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రజా గొంతుక నవుతానన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా నాయకులు శీలం నరసింహారావు, వంగూరి రాములు, పడకండి మురళి , తేలప్రోలు రాధాకృష్ణ, మద్దాల ప్రభాకర్ ,మధు, విజయ్, వెల్సన్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వంకయలపాటి అనురాధ ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

**మధిర, నవంబర్ 15 (మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మధిర మునిసిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్, వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు(బాబు) బార్య వంకయలపాటి అనురాధ ప్రధమ వర్ధంతి కార్యక్రమం అజాద్ రోడ్ లోని వారి స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖమ్మం టిడిపి పార్లమెంటు కమిటీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పాల్గొని, స్వర్గీయ అనురాధ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఖమ్మం టిడిపి పార్లమెంటు కమిటీ ఉపాధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, వంగాల రామకోటి, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మధిర రూరల్ టిడిపి మండలాధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, చింతకాని టిడిపి మండల అధ్యక్షుడు నున్నా తాజుద్దీన్, నాయకులు పాశం రామనాథం, మేడా వెంకటేశ్వరరావు, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మేడేపల్లి రాణి, మన్నేపల్లి రత్నకుమారి, ఐటిడిపి బాధ్యులు అనుమోలు సతీష్ తదితరులు వున్నారు.



# సత్తుపల్లి జిల్లా అయిన వెంటనే ఐటీ హబ్ నిర్మాణాన్ని చేపడతాం

- జేవిఆర్ పార్కును సుందరీకరించి శిల్పారామం ఏర్పాటు చేస్తాం
- ప్రజలు ఆకాంక్ష మేరకే సత్తుపల్లి జిల్లా చేస్తాం



**మనం,సత్తుపల్లి నవంబర్ 15 :**సత్తుపల్లి ప్రజల ఆకాంక్ష మేరకే సత్తుపల్లి, అశ్వరావుపేట తో కూడిన జిల్లాను ఏర్పాటు చేస్తామని తెలంగాణలో 20 జిల్లాలను 33 జిల్లాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు, ఎన్నికల ప్రచారంలో భాగంగా వేంసూరు మండలం దుద్దిపూడి , కందుకూరు, భరణిపాడు, వెంకటాపురం, కుంచపర్తి, శంభుని గూడెం, కొండేగట్ల, తదితర గ్రామాలలో బుధవారం పర్యటన సందర్భంగా అమ్మపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే సత్తుపల్లి జిల్లాతో పాటు సత్తుపల్లిలో ఐటి హబ్ నిర్మాణాన్ని చేపడతామని, జేవిఆర్ పార్కును సుందరకరించి శిల్పారామంగా మారుస్తామని, వేంసూరు మండలం కేంద్రంలో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టడంతో పాటు మర్లపాడు నుంచి వేంసూర్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని, తల్లాడ, కల్లూరు ,పెనుబల్లి ,సత్తుపల్లి లో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి ఆయన వివరించారు, సత్తుపల్లి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్ష పార్టీలపై సోషల్ మీడియాలో విష ప్రచారాలు తెర తీశారని, ఓటర్లను గందరగోళానికి గురిచేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని సత్తుపల్లి ప్రజలు విజ్ఞులు వివేకవంతులు అన్ని గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు, నియోజకవర్గంలో అన్ని కులాలు అన్ని మతాలను గౌరవిస్తూ అందరికీ తగిన గుర్తింపును ఇచ్చి హోదా అందరిని గౌరవించానే తప్ప ఏనాడు రాజకీయ స్వార్థం చేయలేదని ఓ కులానికి ఓ మతానికో ఎప్పుడూ కొమ్ముకాయ లేదని సత్తుపల్లి లో ప్రశాంత వాతావరణంలో 15 ఏళ్ల పాలన సాగించానని సత్తుపల్లి ప్రజలు రానున్న ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కడతారని నమ్మకం ఉందని, విశ్వాసం వ్యక్తం చేశారు, ముందుగా ప్రకటించిన విధంగా దళితుల సాది కార దిశగా ఇచ్చిన మాట ప్రకారం క్రిస్టమస్ నాటికి దళిత బంధు పథకాన్ని సమర్థవంతంగా అమలుచేసి అర్హులైన లబ్దిదారుల అందరికీ అందజేస్తామన్నారు, అలాగే బీసీలకు బీసీ బందు పథకాన్ని లబ్దిదారులకు మేలు చేకూరేలాగా చేస్తామన్నారు, గొల్ల కురుమల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సంక్రాంతి నాటికి సంపూర్ణంగా పూర్తి చేయడం జరుగుతుందని, ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి బండి పార్థసారథి రెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వర్లరావు, వైస్ ఎంపీపీ దొడ్డ వెంకట కృష్ణారెడ్డి శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు మారోజు సుమలత సురేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,....సాధించింది చాలా ఉంది సాధించాల్సింది ఇంకా ఉంది అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు

# తెలంగాణా ఉద్యమ కెరటం కెసిఆర్

- ఆరు గ్యారంటీల పేరుతో గాలం వేస్తున్న కాంగ్రెస్
- ప్రచారం లో మదన్ లాల్





**వైరా, నవంబర్ 15(మనం న్యూస్ ):** వైరా మండలం పాలడుగు,గొల్లపూడి,వల్లాపురం గ్రామాలలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్ లాల్ బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కెరటం కెసిఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు.ఇలాంటి నాయకుడే దేశానికీ అవసరం అని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ పేదలందరికీ అందే విధంగా కృషి చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో దళితులందరికీ దళిత బంధు అమలు చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకునేందుకు నియోజకవర్గ ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని విమర్శించారు. ప్రజలు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కందాల ఉపేందర్ రెడ్డి ఎన్నికల పర్యటన జయప్రదం చేయాలని మేడిద పల్లి సర్పంచ్ బండ్ల విజయ సురేష్ పిలుపునిచ్చారు



**తిరుమలాయపాలెం నవంబర్ 15 మనం న్యూస్ :**పాలేరు నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కందాల ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం విజయం కోసం శక్తివంతం లేకుండా కృషి చేయాలని మేడిదపల్లి సర్పంచ్ బండ్ల విజయ సురేష్ తెలిపారు కందాల ఉపేందర్ రెడ్డి అనునిత్యం ప్రజా సమస్యలు తెలుసుకుని గత ఐదు సంవత్సరాలు కాలం నుండి చనిపోయిన కుటుంబాలకు పదివేల ఆర్థిక సాయం సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ నుండి మరియు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కోసం కోచింగ్ సెంటర్లు పెట్టి ఎంతోమందికి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని నవంబర్ 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కందాలు ఉపేందర్ రెడ్డి కి అఖండ విజయం చేకూర్చాలని వారు తెలిపారు

## ఘనంగా హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి వార్షికోత్సవం



**వైరా, నవంబర్ 15(మనం న్యూస్ ):** మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో హౌస్ ఆఫ్ ప్రేయర్ ప్రార్థన మందిరంలో 14వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు చింతనిప్పు కరుణాకర్రావు, ఉపసర్పంచ్ విసనపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ గత 14 సంవత్సరాలనుండి పాస్టర్ మాథ్యూస్ ఆధ్వర్యంలో ముసలిమడుగులోని ప్రజలు ఆధ్యాత్మికంగా ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. పాస్టర్ మాథ్యూస్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ కరుణాకర్ రావు మొదటి నుండి చర్చికి సహాయ సహకారాలు అందిస్తూ ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నారని ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానం చేసి పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విసనపల్లి శ్రీను, రవి, హనుమంతు, వెంకటి, గ్రామీణ వైద్యులు కృష్ణ, నరేష్ గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పొంగులేటి పర్యటన జయప్రదం చేయండి : దొడ్డ గురవయ్య

**తిరుమలాయపాలెం, నవంబర్ 15 మనం న్యూస్:** తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆహ్వానం గురువారం తిరుమలాయపాలెం మండలంలో బచ్చోడు తండా తండా పైనపల్లి శివారు తండాలుబికాకరవాయి జూపెడ సోలీపురం శివారు తండాల్లో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఎన్నికల ప్రచారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుంది కావున ప్రతిఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మీ.బెల్లం శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు %d% మండల జెడ్పిటీసీ సభ్యులు దొడ్డ గురవయ్య తెలిపారు.



# బీఆర్ఎస్ లో యువత భాగస్వామ్యం కావాలి

## రేగా కాంతారావు గెలుపే లక్ష్యంగా యువత సైనికులుగా పని చేయాలి..

## ఇంటింటికీ విస్తృత ప్రచారం నిర్వహించాలి..



**కరకగూడెం, నవంబర్ 15 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు కరకగూడెం మండల యువజన విభాగం అధ్యక్షులు గుడ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మండల యువజన విభాగ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యతిధిగా బిఆర్ఎస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య హాజరువడం జరిగింది. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి క్లుప్తంగా వివరించడం జరిగింది.బీఆర్ఎస్ మ్యానిఫెస్టో 2023 ప్రజలకు వివరించాలి.ఆసరా పెన్షన్ రూ.2016 నుండి రూ.5016 పెంపు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్సరాల్లో రూ.5016 చేస్తాం- సీఎం కేసీఆర్. తెలంగాణలో 93 లక్షల పైగా కుటుంబాలకు కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా పథకం 5 లక్షల బీమా కల్పిస్తాం - సీఎం కేసీఆర్. రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తాం - సీఎం కేసీఆర్.ఆసరా పెన్షన్ రూ.2016 నుండి రూ.5016 పెంపు. అధికారంలోకి మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్సరాల్లో రూ.5016 చేస్తాం. వికలాంగుల పెన్షన్ రూ.4016 నుండి రూ.6016 పెంపు. రైతు బంధు పథకం ఎకరానికి రూ.10,000 నుండి రూ.16,000 వేలకు పెంపు. మొదటి సంవత్సరం ఎకరానికి రూ.12,000 చొప్పున ఇచ్చి పెంచుతూ రూ.16,000 ఇస్తాం.అర్హులైన పేద మహిళలకు నెలకు రూ.3000 అందిస్తాం. అర్హులైన లబ్దిదారులకు, అక్రిడేశన్ కలిగిన జర్నలిస్టులకు రూ 400కే గ్యాస్ సిలిండర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృధి మరియు మానిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తూ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే రేగా కాంతారావు అధ్వర్యంలో జరిగిన అభివృధి కార్యక్రమాలు మరియు ప్రజల బాగోగులు చూసుకొని ఎకైక నాయకుడు అని రేగా కాంతారావు చేసిన అబివృద్ధి వివరించారు.రాబోయే రోజుల్లో మనం అందరం కార్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో మన రేగా కాంతారావు గారిని కలిసి కట్టుగా గేపించుకుందాం అన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేద్దాం అభివృద్ధి నీ కొనసాగిద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకులు కటకం లెలిన్,కొమరం శంకర్, సిద్ది సునీల్, గాందర్ల సతీష్, పోలెబోయిన వెంకట నారాయణ, ఊకే నరేష్, రామటెంకి శేఖర్, పోలెబోయిన సర్వేష్, కల్తి నరేష్, పోలెబోయిన శేఖర్, కొమరం నాగేష్, గిద్దె సాయి కిరణ్, గుర్రం లాలయ్య,మైప ముకుంద తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలి

## అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

## అభివృద్ధిలో దేశానికే దిక్సూచి తెలంగాణ రాష్ట్రం

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం...

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు.



**మణుగూరు, నవంబర్ 15 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా; మణుగూరు మండలం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అశ్వాపురం మండలం కళ్యాణపురం, రామచంద్రాపురం, బట్టిల గుంపు, గ్రామాలకు నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చెందిన సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈసందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ; అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపిన బిఆర్ఎస్ కు ప్రజలు మరోసారి పట్టం కట్టాలని ఆయన అన్నారు, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ప్రజలు కారు గుర్తుకు; ఓటు వేయాలని ఆయన కోరారు,పేదల పక్షపాతి బిఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన అన్నారు, బిఆర్ఎస్ మ్యానిఫెస్టోపై గ్రామాలలో విస్తృతంగా చర్చ జరగాలని ఆయన అన్నారు, గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాలలోని ప్రతి గడపకు వివరించడం కార్యకర్తల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు, పార్టీకి కార్యకర్తలే ప్రధానమని సైనికుల పనిచేసే బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు, సీఎం కేసీఆర్ గారి సహకారంతో పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ప్రగతి పథంలో తీసుకెళ్లానని ఆయన అన్నారు, ఎన్నికలలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదని ఆయన స్పష్టం చేశారు, నియోజకవర్గ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ లోకి వలసలు జోరుగా కొనసాగుతున్నాయి అన్నారు.

# ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



**పినపాక, నవంబర్ 15 (మనం న్యూస్ ) :** ఆదివాసీ తొలిపోరాట యోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలు పినపాక మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా నాయకులు గోగ్గల రామకృష్ణ దొర ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి మల్లారం గ్రామంలో పూలమాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాయకులు స్వాతంత్ర్య పోరాటంలో బిర్సా ముండా పోరాటం ప్రత్యేకమైనదన్నారు. 1875లో జన్మించిన బిర్సా ముండా 1900లో కన్నుమూశారని, అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడిగా జానపద నాయకుడిగా ఆయన ప్రస్థానం మరువలేనిదని కొనియాడారు. బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించారని తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయారన్నారు. ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్ లో చిత్రపటం ఏర్పాటు చేశారని, ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక ఆదివాసీ నేత బిర్సా ముండా అన్నారు. కనీసం పాతికేళ్లు కూడా దాటకుండానే ఇవన్నీ సాధించిన ఘనత ఆయనదే అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సారయ్య, తదితరులు పాల్గొన్నారు

## బాలరాజు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**బూర్గంపహాడ్, నవంబర్ 15 (మనంన్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోడె బోయిన రవి పటేల్ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ బిజెపి బలపరిచిన బిజెపి ఎంఎల్ఏ అభ్యర్థి పోడియం బాలరాజు గెలుపు కోసం ఈరోజు సారపాక సెంటర్ నుండి పాత సారపాక ఇంటింటి ప్రచారం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ బిజెపి బూర్గంపహాడ్ మండల ప్రధాన కార్యదర్శి కోడె బోయిన రవి పటేల్ మహిళా కార్యకర్తలతో కలిసి పాత సారపాక లో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ పినపాక అసెంబ్లీ అభ్యర్థి పోడియం బాలరాజు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో ఓటర్లను కోరిన రవి పటేల్ ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఒక్క స్థానానికి పోటీలో 20 మంది అభ్యర్థులు

**ఇల్లందు, నవంబర్ 15 (మనం న్యూస్) :** ఇల్లందు తహసిల్దార్ కార్యాలయం నుండి బుధవారం ఆర్ ఓ జె కాశయ్య. విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం. ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ఒక అసెంబ్లీ స్థానానికి బి ఆర్ ఎస్ కాంగ్రెస్ బిజెపి బి.ఎస్.పి సిపిఎం పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ రెబల్ అభ్యర్థులు మొత్తం 34 మంది నామినేషన్ దాఖలు చేశారని స్క్రూటిన్లో నలుగురు అభ్యర్థుల నామినేషన్లు ఫెయిల్ కాగా 30 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు బుధవారం ఉపసంహరణ సమయం అనంతరం ఇల్లందు బరిలో నుండి రెబల్ అభ్యర్థులతో పాటు మరికొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఉపసంహరించుకున్నారని వారి వివరాలు సున్నపాక నాగేశ్వరరావు (2) వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ (3) మంగీలాల్ వాంకుడోత్ (4) భూక్యా మంగీలాల్ (5) నామోదర్ కుమార్ ఆంగోత్ (6) గుండెబోయిన నాగమణి (7) మోహన్ జి (8) హరికిషన్ (9) బానోత్ స్రవంతి (10) సురేందర్ పూనెం. ఉపసంహరించుకున్నారని, ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆర్ ఒ జె. కాశయ్య. వివరాలు తెలిపారు...

## పలు కుటుంబాలను పరామర్శించిన...

### ప్రభుత్వ విప్ రేగా కాంతారావు..



**పినపాక, నవంబర్ 15 (మనం న్యూస్) :** పినపాక మండల లోని పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించడం జరిగింది.మల్లారం గ్రామానికి చెందిన షేక్ బాబు (80) సంవత్సరాలు ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న రాజుపేట గ్రామానికి చెందిన చర్ప బుచ్చమ్మ ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.పొట్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మదర్ సాహెబ్ నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, ఎంపీపీ గుమ్మడి గాంధీ, మండల నాయకులు సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మల జన్మదిన వేడుకలు



**దమ్మపేట, నవంబర్ 15 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ఈ సందర్భంగా అభివృద్ధికి మారుపేరు తుమ్మల నాగేశ్వరరావుని ఉమ్మడి ఖమ్మం జిల్లాని అత్యంత అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అలాగే ఇక్కడ రైతులు కడుపునిండా అన్నం తింటున్నారు అంటే అది పామాయిల్ ఫ్యాక్టరీ తెచ్చి రైతుల కుటుంబాల్లో వెలిగిన నింపి న ఏకైక రాజకీయ నాయకుడని వారన్నారు తుమ్మల నాగేశ్వరరావు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తుమ్మల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



**దమ్మపేట, నవంబర్ 15 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వయం పాలనా దినోత్సవం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించడం బోధించడం జరిగినది చక్కగా పాఠాలు బోధించి పాఠశాలను స్వయంగా నడుపుకున్నటువంటి విద్యార్థులందరినీ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుమరియు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

## గులాబీ గూటికి చేరిన దండు సారయ్య



**ఇల్లందు, నవంబర్ 15 (మనం న్యూస్) :** ఇల్లందు మడత వెంకట్ గౌడ్ దండుసారయ్యలు బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందు ఆర్ అండ్ ఆర్ కాలనీ నాయకుడు, తెలంగాణ ముదిరాజ్ భవన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, శివశక్తి రాష్ట్ర నాయకులు దండు సారయ్య బుధవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ సాక్షిగా బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.. ఆయనకు తెలంగాణ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ టిఆర్ఎస్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు... అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ముదిరాజ్, శివశక్తి నాయకులకు రాష్ట్రంలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అదేవిధంగా వారికి రానున్న రోజుల్లో అన్ని విధాలుగా తగిన న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో మూడోసారి టిఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని స్థానిక ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ను భారీమెజారిటీతోగెలిపించాలన్నారు... ఆయనతోపాటు బి ఆర్ఎస్ లో పలు వార్డుల నుండి ప్రముఖులు బాణాల శ్రీనివాస్, కోటగిరి రాజేందర్, కోటగిరి నవీన్, మహేష్, శేఖర్ తదితరులు ఉన్నారు..

## విజయం సాధించేది బీఆర్ఎస్ పార్టీనే

### – బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు



**పినపాక, నవంబర్ 15(మనం న్యూస్ ) :** రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి మూడోసారి గెలుపొంది దక్షిణాది రాష్ట్రాల్లో ఎవరు సాధించలేని విజయాన్ని సాధిస్తామని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు సతీష్ రెడ్డితో కలిసి దుగినేపల్లి, జానంపేట, చేగర్శల, గడ్డంపల్లి, ఉప్పాక గ్రామపంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంగా పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలియజేశారు. ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దుగినేపల్లి ఎంపీటీసీ యగ్గడి ఉమాదేవి సత్యనారాయణకు ఎన్నికల ప్రచార కరపత్రాలు అందజేశారు. అనంతరం పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో ఆయన సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుభద్ర దేవి వాసు బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతిథులు, తదితరులు పాల్గొన్నారు



## ప్రచారంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జోరు



**ఇల్లందు, నవంబర్ 15 (మనం న్యూస్) :** ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు మండలం లచ్చగూడెం గ్రామపంచాయతీ కొమ్ముగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా రీజియన్ కమిటీ నాయకులు యాకన్న మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రెండు పార్టీలు కలిసి ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణన్నను నిలబెట్టడం జరిగింది. మోకాళ్ళ కృష్ణ గత రెండు పర్యాయాలు ఇల్లందు మండలం మాణిక్యారం పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందారు. ప్రస్తుతం ఆయన సర్పంచి పదవిలో ఉన్నారు కామ్రేడ్ కృష్ణ సౌమ్యుడు నీతి నిజాయితీ ముక్కుసూటి మనస్తత్వం కలిగిన వ్యక్తి ఆ ప్రాంత ప్రజల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి కాబట్టి ఆయనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు అదేవిధంగా భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ప్రతిఘటన పోరాటాలు నిర్వహించి లక్షలాది ఎకరాల పోడు భూమిని సాధించి పెట్టిన ఘనత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీది భూమిలేని నిరుపేదలందరికీ పదులు కొద్ది ఎకరాలను కుటుంబానికి ఒక్కంటికి సాధించి పెట్టిన ఘనత మా పార్టీకే ఉందని పునరుద్ఘాటించారు ఈ ప్రాంతంలో ఈ నియోజకవర్గంలో మా పార్టీ తప్ప మారే పార్టీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు అదేవిధంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అటవీ సంరక్షణ పేరుతో పోడు భూములను గిరిజనుల నుండి గుంజుకోవాలని చూస్తుందని ఆదాని అంబానీలకు కట్టబెట్టాలని చూస్తుందని అడవులలో అపారమైన ఖనిజ సంపద ఉండటంతో ఈ అడవులను ప్రైవేటీకరణ చేసే ఉద్దేశంతో బిజెపి ప్రభుత్వం మోడీ ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అయితే తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న టిఆర్ఎస్ ( బి ఆర్ ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ ఈ చట్టం విషయంలో నోరు మెదపలేదని రైతు వ్యతిరేక చట్టాల విషయంలో నోరు మెదపలేదని ఆరోపించారు ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, బిజెపి ప్రభుత్వం, రెండు దొందూ దొందే అనే విధంగా ప్రజలకు హాని చేసే విధంగా గిరిజనులకు పేదలకు నష్టం జరిగే విధంగా ప్రవర్తిస్తున్నాయి కాబట్టి ఆ పార్టీలకు ఓట్లు వేయ వద్దని మతతత్వ బిజెపి పార్టీని తుంగమడుగులో తొక్కాలని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పోరాడే శక్తులకు విప్లవ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణను ఇల్లందు నియోజకవర్గంలో నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జర్పుల శంకర్ జలపుల చంద్రు కిషన్ భూక్య రూప్లా జర్పుల రాంసింగ్ మాలోతు రామ్ చంద్ భూక్య మీట్యా ఘనియా తదితరులు పాల్గొన్నారు...!

## ఎడవల్లి చేరికతో వనమా గ్రాఫ్ పడిపోయిందా!



**పాల్వంచ టౌన్, నవంబర్ 15 (మనం న్యూస్) :** నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అదే చర్చ ఎడవల్లీ పార్టీ మారి బి ఆర్ ఎస్ లో చేరిన విషయం అందరికి తెలిసిన విషయమే..కాగా నిన్న మొన్నటి వరకు ఇద్దరి మధ్య పచ్చి గడ్డి వేస్తే మండి పోయేది..కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా సిపిఐ కి సీటు కేటాయించడంతో టిక్కెట్ ఆశించి బంగ పడ్డ ఎడవల్లి ప్లేటు ఫిరాయించి అనుచరగణం లేకుండా ఒక్కడే బి ఆర్ ఎస్ లో చేరాడుఈక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు మేధావులు,ప్రజలు ఏమనుకుంటున్నారుఅనేది చర్చగా మారింది. ఎడవల్లి,వనమా కలయికపై ప్రజలు మండిపడుతున్నారు..నిన్న మొన్నటి వరకు నియోజకవర్గం లో జరిగిన పరిణామాల నేపథ్యంలో వనమా కుటుంబాన్ని చీల్చి చెండాడి న ఎడవల్లి తన స్వలాభం కోసం ప్యాకేజీ తీసుకొని నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచి సిగ్గు శరం లేకుండా పార్టీ మారడాన్ని ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారు. అంతే కాకుండా ఇటు వనమా ను నమ్ముకొని ఆయన వెంట ఉన్న ముఖ్య నాయకులు కూడా ఎడవల్లి తో సత్సంబంధాలు ఏర్పరచుకోవడం దిగమింగు కోలేక పోతున్నారు. అనేది వాస్తవం ఈక్రమంలోనే ఎన్నో ఏళ్ల తరబడి వనమా ను అంటి పెట్టుకొని ఉన్న ముఖ్య అనుచరుడు అలకభూని పార్టీ మారే ఆలోచన చేస్తున్నాడని వారి అనుచరుల ద్వారా బయటకు పొక్కుతోంది. మొత్తానికి ఎడవల్లి వనమా కలయిక రెంటి చెడ్డ రేవడిలా మారి అటు బి ఆర్ ఎస్ పార్టీ కి వనమా కు కూడా నష్టమే చేకూర్చుతుంది అని మేధావులు చర్చించు కుంటున్నారు.

## బెదిరింపు ఉత్తరాలు పంపించడం సిగ్గుచేటు

- మాజీ ఎమ్మెల్సీ బాలసాని గత ఎన్నికల్లో తెల్లం వెంకట్రావు ఓటమికి కారణం
- సిపిఐ పార్టీ నాయకులు కూడా బిఆర్ఎస్ కి ఓట్లు వేస్తారు



**భద్రాచలం, నవంబర్ 15 (మనం న్యూస్) :** భద్రాచలం నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణం మాజీ ఎమ్మెల్యే బాలసాని లక్ష్మీనారాయణ అని బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం నాడు తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రావులపల్లి రాంప్రసాద్, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నియోజకవర్గంలో సిపిఐ శ్రేణులు కూడా టిఆర్ఎస్ పార్టీకే ఓట్లు వేస్తారని ఆయన చెప్పటం విశేషం. నియోజకవర్గంలో చౌదరి ఓటు బ్యాంకు కోసం రాజకీయాలు చేస్తున్నారు. ఆంధ్రలో జరిగిన చంద్రబాబు ఘటనకు కేసిఆర్ కు సంబంధం లేదు అని అన్నారు. నియోజకవర్గంలో సగం మంది చౌదరిలు, బిఆర్ఎస్ వైపే ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే ను అభివృద్ధిపై ప్రశ్నించినందుకు నాకు బెదిరింపు ఉత్తరాలు పంపించారు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. నియోజవర్గంలో ఎవరెవరు ఎమ్మెల్యేని ప్రశ్నిస్తున్నారో... వారికి ఉత్తరాలు పంపించి నోరు మూపిస్తున్నారు అని విమర్శించారు. దళిత బందు పేరుతో నియోజకవర్గంలో ఏడు కోట్ల వరకు ఎమ్మెల్యే స్కాం చేశారు. గత ఎన్నికల్లో తాము మద్దతు ఇవ్వడం ద్వారానే మెజారిటీతో గెలుపొందిన వీరయ్ క్లిష్ట పరిస్థితుల్లో ఎమ్మెల్యే ఇంటికి వెళితే... ఇంట్లో ఉండి లేరని చెప్పిన సందర్భాలు ఉన్నాయి అని అన్నారు. వీరయ్యను గెలిపించి తప్పు చేశాం. సిపిఐ పార్టీ వారు కూడా నియోజకవర్గంలో కారు గుర్తుకే ఓటు వేస్తారు అని తెలిపారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరికెళ్ల తిరుపతిరావు కొండి శెట్టి కృష్ణమూర్తి ,సునీల్ ,గోరపాటి శ్రీనివాసరావు ,కోలా రాజు, రవి తదిరు పాల్గొన్నారు.

# జనాధారణ చూసి ఓర్వలైకే.. బురదజల్లే ప్రయత్నం

**భద్రాచలం, నవంబర్ 15 ( మనం న్యూస్ ) :** జనాదరణ చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే అభ్యర్థి వీరయ్య అన్నారు. ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భద్రాచల శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య , బాలసాని మాట్లాడుతూ పది సంవత్సరాల లో బి.ఆర్.ఎస్ పార్టీ భద్రాచల ప్రాంత సమస్యలను గాలికి వదిలేసి,100 కోట్లు, 1000 కోట్లు అని భద్రాచల రామయ్యను, భద్రాచల ప్రజలను చేసిన మోసం ప్రజలందరికీ అర్థమైంది.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ ఏం మండలానికి ప్రచారానికి వెళ్లిన ప్రజలందరూ 10 సంవత్సరాలలో ఈ ప్రాంతానికి మీరు ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారని తిరగబడుతున్నారు. వీరన్న స్థానికుడు కాదని చెప్పే నువ్వు, కొన్ని రోజుల క్రితమే అమెరికా నుంచి వచ్చి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ పదవి వెలగబెడుతున్నావు తప్ప నువ్వు ఈ ప్రాంతం వాడివా అని,నీకు ఈ ప్రాంతంలో ఎక్కడ ఏ ప్రాజెక్టు ఏ టైం లో నిర్మించారో తెలియదు,కనీసం భద్రాచలం యొక్క మూలాలు కూడా తెలియని వ్యక్తివి నువ్వు అని అన్నారు.ఈ పత్రికా సమావేశంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,ఎల్డిఎం కోఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతరేల రవికుమార్, టిడిపి నాయకులు ఎస్కే అజిమ్,కోనేరు రాము కుంచాల రాజారాం,సిపిఐ



నాయకులు రావులపల్లి రవికుమార్ కల్లూరు వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, దొడ్డిపట్ల సత్య లింగం,ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరెల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, తమ్మల్ల వెంకటేశ్వర్లు,రాగం సుధాకర్,ఎండి జిందా, దొడ్డిపట్ల కోటేష్,చెంచు సుబ్బారావు, వరుణ్, సోషల్ మీడియా సిద్ధి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ వారాల వేణు

**బూర్గంపహాడ్, నవంబర్ 15 (మనంన్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మున్నూరు కాపు సంఘం నాయకులు వారాల వేణు డిసిసి అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు ,భద్రాచలం శాసనసభ్యులు శ్రీ పొదెం వీరయ్య సమక్షంలో భద్రాచలం లోని పొదెం వీరయ్య క్యాంపు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారాల వేణు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యొక్క విధివిధానాలు నచ్చి అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరానని అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్ర ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు వారి కార్యకర్తలకు నాయకులకు తప్ప సామాన్య ప్రజలకు ఏమి అందలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో కూడా కాంగ్రెస్ పార్టీ యొక్క మేనిఫెస్టోని కాపీ కొట్టిందేనని ఆయన ఎద్దేవా చేశారు. రేపు జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గారు గెలుపు కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి మైనార్టీ



సెల్ అధ్యక్షులు మొహ్మద్ ఖాన్ జిల్లా కార్యదర్శి చల్లా వెంకటనారాయణ నియోజకవర్గ నాయకులు కనితి కృష్ణ మండల గౌరవాధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి నాయకులు ఇంగువ రమేష్ గొల్లమారి రత్నారెడ్డి కోట నాగిరెడ్డి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల గొంతుక కారం పుల్లయ్యను గెలిపించండి

## పేదలకు కాలనీలను నిర్మించిన చరిత్ర సిపిఐఎం ది..

## సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

**భద్రాచలం, నవంబర్ 15 (మనం న్యూస్)** భద్రాచలం పట్టణంలో పేదల కోసం పోరాటం చేసి నివాస కాలనీలను ఏర్పాటు చేసిన చరిత్ర సిపిఐఎం కి ఉందని పేదల భూములు గుంజుకొని రియల్ ఎస్టేట్ అపారాలు చేసే ఘనత కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులకి దక్కుతుందని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీలంక అశోక్ నగర్ కొత్త కాలనీలలో సిపిఐఎం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. భద్రాచలం ప్రజల దహార్తి తీర్చేందుకు మూడు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసిన ఘనత అమర జీవులైన సున్నం రాజయ్య, కుంజ బుజ్జి లకే దక్కుతుందని అన్నారు. భద్రాచలం పట్టణానికి డిగ్రీ ,పీజీ కాలేజీలను సాధించి ఏజెన్సీ పిల్లలకు ఉన్నత విద్యను అందేలాగా సిపిఎం పార్టీ ప్రజాప్రతినిధులు కృషి చేశారని గుర్తు చేశారు. సిపిఐఎం ప్రజా ప్రతినిధులు పుంజా బుజ్జి, సున్నం రాజయ్య మీడియం బాపూరాల తో పాటు జడ్పిటిసి ప్రభావతి ఆయంలోనే భద్రాచలం పట్టణంలో అనేక రకాల మౌలిక



సదుపాయాలను కల్పించామని అన్నారు.సిపిఐఎం పార్టీకి ఓటు వేసి పోరాడే కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు యర్రశెట్టి వెంకట రామారావు, సంతోష్, శాఖ సభ్యులు సతీష్ బాబు, పుణ్యవతి, గణపతి, అమ్మ గౌతమి, రవణమ్మ ,సులోచన ,రజిని తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో పోలీసుల ముమ్మర తనిఖీలు



**చర్ల, నవంబర్ 15 (మనం న్యూస్) :** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలో పలు గ్రామాల్లో ప్రధాన రహదారుల్లో ప్రత్యేక బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు గ్రామాల్లో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. చర్ల నుండి పూసుగుప్ప ప్రాంతాలకు వెళ్లే రహదారులపై సి ఆర్ పి ఎఫ్, స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు మంగళవారం మొహరించాయి. అటుగా వెళ్లే వాహనాలతో పాటు ప్రయాణికుల లగేజీలు,పాద చారుల బ్యాగులు, చేతి సంచులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించి విడిచిపెట్టారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో పోలీసులు నిత్యం వాహన తనిఖీలు చేపడుతున్నారు. రాత్రి గస్తీ కూడా నిర్వహిస్తున్నారు. సిఐ బి రాజగోపాల్ ఆధ్వర్యంలో ఎస్సైలు టి వి ఆర్ సూరి,అర్ నర్సిరెడ్డి లు పలుచోట్ల తనిఖీలు జరిపారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చిన వాహనదారుల వివరాలు ఆరా తీశారు. ఎన్నికలవేళ ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు గ్రామాలు తిరుగుతూ తనిఖీలు చేపట్టారు

# సెక్రటరీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి



**పినపాక, నవంబర్ 15 (మనంన్యూస్) :** గ్రామపంచాయతీ సెక్రటరీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పినపాక ఎంపీ ఓ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పినపాక మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం, వెంకటరావుపేట, జగ్గారం, ఈ.బయ్యారం గ్రామ పంచాయతీలలో ఆయన పర్యటించారు. గ్రామపంచాయతీలలో జరుగుతున్న పనులపై అసహనం వ్యక్తం చేశారు. పాత రెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో డంపింగ్ యార్డ్ , స్మశాన వాటిక లను పరిశీలించిన ఆయన పూర్తిస్థాయిలో పనులు నిర్వహించాలని, పంచాయతీ లో నీరు సరఫరా చేసే ట్రాక్టర్ సైతం రిపేరుతో కొద్ది నెలలుగా పక్కకు ఉంచడం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ బయ్యారం గ్రామపంచాయతీలో డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. చింతల బయ్యారం గ్రామంలో రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించి మొక్కల చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా చూడాలని ఆదేశించారు. పంచాయతీలలో బాధ్యతాయుతంగా పనులు చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రతిరోజు 5 నుండి 6 గ్రామ పంచాయతీలు సైతం పర్యవేక్షణ చేస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక సెక్రటరీలు అశోక్, ఆదినారాయణ, జైపాల్ రెడ్డి, సాంబశివరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాట పటిమ కలిగిన దుగ్గి కృష్ణ ను అధిక మెజార్టీ తో గెలిపించాలి

## సిపిఎం అభ్యర్థిని అసెంబ్లీకి పంపించడం చారిత్రాత్మక అవసరం

**గార్ల, నవంబర్ 15 (మనం న్యూస్) :** అనేక సంవత్సరాలుగా బడుగు, బలహీన వర్గాలు, వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, ఆదివాసులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఇలా అనేక పోరాట పట్టిమ కలిగిన దుగ్గి కృష్ణను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి సోమయ్య అన్నారు.ఇల్లందు నియోజకవర్గ సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపును కాంక్షిస్తూ బుధవారం స్థానిక మంగపతిరావు భవనంలో కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కల్లబొల్లి మాటలతో పాలనా సాగించి ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు మాయ మాటలతో ప్రజలను బుట్టలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆ పార్టీలు ప్రజలను మోసగించే పార్టీలని ఘాటుగా విమర్శించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఇద్దరు ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలవకముందు ఒక పార్టీ గెలిచాక స్వలాభం కోసం మరో పార్టీలోకి వెళ్ళి నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలు సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను అసెంబ్లీ కి పంపించి ప్రజా సమస్యలపై అసెంబ్లీ లో గళం విప్పే అవకాశాన్ని కల్పించాల్సిన చారిత్రాత్మక అవసరం ఉందని చెప్పారు. సిపిఎం అభ్యర్థి గెలుపునకు పార్టీ శ్రేణులు అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు



కుంట ఉపేందర్, కందునూరి కవితా, భూక్య హరి, మండల నాయకులు జి.రామారావు, వి.వెంకటేశ్వర్లు, ఎం.నాగమణి, ఎ.సత్యవతి, ఐ.గోవింద్, బి.లోకేశ్వరావు, కె.మహేశ్వరావు,కె.ఈశ్వర్ లింగం,బి .ఉపేందర్ రెడ్డి, ఎల్లయ్య, శ్రీను, మల్లయ్య, టి.రమా, కామేపల్లి మండల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**తొర్రూరు, నవంబర్ 15 ( మనం న్యూస్) :** ప్రలోభాలకు గురి కాకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని వినియోగదారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఠాకూర్ రతన్ సింగ్ లు అన్నారు.వినియోగదారుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట పాఠశాలలో ఓటు చైతన్యంపై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధమని ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, మంచి నేతను ఎన్నుకునేందుకు ఓటు కీలకమన్నారు.100 శాతం ఓట్లేయకుండా కేవలం 40 నుండి 70 శాతం ఓట్లు మాత్రమే వేస్తున్నారని,ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకొని మంచి అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్,రాధాకృష్ణమూర్తి, స్వరూప, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ నేలకుర్తి మధుకర్ రెడ్డి,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కోరం కనకయ్య గెలుపుకు గీత కార్మికుల పూర్తి మద్దతు



**గార్ల, నవంబర్ 15 (మనం న్యూస్) :** ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపుకు గార్ల కల్లుగీత కార్మికులు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్ గౌడ్ మోత్కూరి సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సమక్షంలో కల్లుగీత కార్మికుల పూర్తి మద్దతును ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యకు ఇస్తున్నట్లు బుధవారం స్థానిక శ్రీ కంఠమహేశ్వరస్వామి గుడి వద్ద నిర్ణయించారు.ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ పేదలకు సహకారం అందాలన్న మా బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు మా గీత కార్మికుల మద్దతు ఉంటుందని వారు తెలియ జేసారు. ఈ కార్యక్రమం లో కల్లు గీత కార్మికులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కరపత్రాలను ఆవిష్కరణ



**మహబూబాబాద్, నవంబర్ 15 (మనం ప్రతినిధి) :** పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కరపత్రాలను బుధవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కార్యాలయంలో జనరల్ అబ్జర్వర్ ఇరా సింగల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తో కలిసి బుధవారం ఆవిష్కరించారు. అర్హులైన దివ్యాంగ ఓటర్లకు 12 డి ద్వారా ఇంటి వద్ద ఓటు వేసే సదుపాయం కల్పించడం జరిగిందని అదేవిధంగా పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటు చేశామన్నారు. దివ్యాంగులకు వయవృద్ధులకు సహాయకారులుగా వాలంటీర్లను ఏర్పాటు చేశామన్నారు. అందులకు బ్రెయిలీ లిప్ లో బ్యాలెట్ పేపరు తో పాటుగా ఈవీఎం తో గ్రౌండ్ ఫ్లోర్ లోనే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటం ఓటు వేయడంలో ప్రత్యేక వరుసగా ప్రాధాన్యత కల్పించడం వంటివి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దివ్యాంగులందరూ తప్పనిసరిగా ఓటింగ్లో పాల్గొనాలని అత్యధిక శాతం ఓటింగ్ నమోదయ్యేందుకు కృషి చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### కర్ణాటకలో చేసి చూపించాం..

# ఇక్కడా మాట నిలబెట్టుకుంటాం

-దీనిపై బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారం..

-పథకాలు అమలు చేస్తున్నామో లేదో వచ్చి చూడాలంటే కేసీఆర్ ముఖం చాటేశారు

-బీఆర్ఎస్ అబద్దాలు నమ్మొద్దు.. కాంగ్రెస్‌ను గెలిపించాలని హితువు

- కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు



**తొర్రూరు, నవంబర్ 15 (మనం న్యూస్) :** కర్ణాటకలో కాంగ్రెస్ హామీలు నెరవేర్చడం లేదని, తెలంగాణలో ఏం అమలు చేస్తుందంటూ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండురావు మండిపడ్డారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కర్ణాటక పీసీసీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ గుర్రప్ప నాయుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పార్లమెంట్ ఇన్చార్జి శోభారాణి లతో కలిసి కర్ణాటక మంత్రి దినేష్ గుండురావు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... కర్ణాటకలో హామీలు అమలవుతున్నాయో లేదో వచ్చి చూడాలని కేసీఆర్‌ను ఆహ్వానిస్తే ముఖం చాటేశారని.. పైగా అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో తాము ఇచ్చిన 'గ్యారంటీ' హామీలను అమల్లోకి తెచ్చామని.. తెలంగాణలోనూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ప్రకటించారు. కర్ణాటకలో మేం ఇచ్చిన ఐదు గ్యారంటీల్లో 4 గ్యారంటీలు 2 నెలలుగా అమలవుతూనే ఉన్నాయని, యువనిధి పథకాన్ని జనవరిలో మొదలు పెడుతున్నామన్నారు. మేం ప్రజలకు ఇచ్చిన హామీల మేర కు అన్ని పథకాలను అమలు చేస్తుంటే ఇక్కడి సీఎం అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు.మేం అమలు చేస్తున్న పథకాలు నిజమో కాదో తెలుసుకునేందుకు రమ్మని పిలిస్తే ముఖం చాటేస్తున్నారన్నారు. కర్ణాటకలో విద్యుత్ సరఫరాపై దుష్ప్రచారం చేస్తున్నారని, రైతులకు అక్కడ నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. బీఆర్ఎస్ నేతల దుష్ప్రచారాన్ని నమ్మవద్దన్నారు.కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగుతుందని, అధికారం కేసీఆర్ ఫ్యామిలీ కంట్రోల్ చేస్తుందన్నారు. రెవెన్యూ లోటు ఉన్న కర్ణాటకలో విజయవంతంగా పథకాలు అమలు చేసినప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మారుస్తున్న కేసీఆర్ ను గద్దెదించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కేసీఆర్ గొప్పలు చెప్పడం తప్ప చేసిందేమీలేదన్నారు. బీసీలకు 34శాతంగా ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్‌కు అవినీతి డబ్బులతో ఎన్నికలకు వెళ్లడం అలవాటని, ఈసారి ఆయన ప్రయత్నాలు ఫలించవన్నారు. ప్రజలు ఆయనకు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణలో ప్రజల స్పందన చూస్తుంటే కేసీఆర్ ఓడిపోవడం ఖాయమని తేలిపోతోందన్నారు. ప్రజలు 30వ తేదీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ వేరు కాదని, బీజేపీకి బీఆర్ఎస్ బీ టీంగా పనిచేస్తోందన్నారు. దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. తెలంగాణలో బీసీ డిక్లరేషన్ కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు.పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువ ప్రతినిధులను అసెంబ్లీకి పంపించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్ లు మాట్లాడుతూ... పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి ఓడితే అమెరికాకు వెళుతుందని గులాబీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, అదంతా వట్టి బూటకమన్నారు. మంత్రి దయాకర్ రావు ఓడిపోయాక అమెరికాకు వెళ్లి రెస్ట్ తీసుకోవడం ఖాయమన్నారు. యశస్విని రెడ్డి అభ్యర్థిత్వం పై కోర్టు మెట్లెక్కిన బీఆర్ఎస్ నాయకులకు న్యాయస్థానం మొట్టికాయలు వేసిందని, ఓటు వివాదం పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసిందని గుర్తు చేశారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధంలేని బీఆర్ఎస్ కోవర్ట్ ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి నిజాయితీకి మారుపేరైన యశస్విని ఝాన్సీ రెడ్డి పై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి చిలువేరు కృష్ణమూర్తి, అచ్చిరెడ్డి, రవి నాయక్, అశోక్ రెడ్డి, మల్లేశం గౌడ్, కుమారస్వామి, మహిళ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా



**తొర్రూరు, నవంబర్ 15 (మనం న్యూస్ ) :** ఇటీవల మంత్రి కేటీఆర్, దయాకర్ రావుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన తొర్రూరు మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, యువ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ లు సొంతగూటికి చేరారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి యశస్విని రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ గులాబీ పార్టీకి వెళ్లిన వారంతా మరో మారు ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని నమ్మి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పాలకుర్తిలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు.అనంతరం కౌన్సిలర్ తూనం రోజా మాట్లాడుతూ తమకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాయమాటలు చెప్పి పార్టీలో చేర్చుకున్నారని,తిరిగి తన సొంత పార్టీ అయిన కాంగ్రెస్ లో చేరడం సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, కాందాడి అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బిక్షం గౌడ్, నల్లపు వెంకన్న, అరుణ్ తదితరులు ఉన్నారు.

# ఓటరు సమాచార స్లిప్పు గుర్తింపు కార్డుగా ప్రాతిపదిక కాదు

## కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, నవంబర్ 15 (మనం ప్రతినిధి) :** ఓటర్ సమాచార స్లిప్పు ఓటర్ గుర్తింపు కార్డుతో సమానం కాదని కేవలం పోలింగ్ కేంద్రం నియోజకవర్గం వంటి సమాచారాన్ని అందజేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. బుధవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ పై అఖిలపక్ష పార్టీ ప్రతినిధులకు జనరల్ అబ్జర్వర్ ఇరా సింగల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ... ఓటర్ సమాచార స్లిప్పులను ఈ నెల 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు పంపిణీ చేయబడుతుందని తెలియజేస్తూ ప్రతి ఓటర్ స్లిప్పును సంబంధిత ఓటర్లకు మాత్రమే అందజేస్తామని ఓటరు అందుబాటులో లేనియెడల వారి కుటుంబానికి ఇవ్వబడుతుందని అంతేగాని ఇతరులకు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వడం జరగదని స్పష్టం చేశారు. పార్టీ ప్రతినిధులు ఇందుకు సహకరించాలన్నారు ఓటరు సమాచార స్లిప్పుతో పోలింగ్ కేంద్రానికి వచ్చినప్పుడు ఓటరు గుర్తింపు కార్డు లేకపోతే ఓటు వేయటం కుదరదని ప్రభుత్వం సూచించిన 12 కార్డులలో ఏదైనా ఒకటి ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని తద్వారా ఓటు వేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఓటర్ల జాబితాలను గుర్తింపు పొందిన పార్టీ ప్రతినిధులకు ఉచితంగా అందచేయడం జరుగుతుందని మిగతా పార్టీ ప్రతినిధులు ఖరీదు చెల్లించి పొందేందుకు అవకాశం ఉందన్నారు. హోమ్ ఓటింగ్ విషయంలో భారత ఎన్నికల సంఘం కర్ణాటక ఎన్నికల



అనంతరం తెలంగాణలో హోము ఓటింగ్ ప్రవేశపెట్టినందున 997 మందికి ఇంటి నుండే ఓటు వేసే అవకాశం కల్పించామన్నారు. అందుకు ఎన్నికల బృందం గల వాహనం వారి చెంతకే వచ్చి ఓటు వేయించుకొని వెళుతుందన్నారు. ఈనెల 22 23 తేదీలలో పోలింగ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని మహబూబాబాద్ నియోజకవర్గం వారికి డిగ్రీ కళాశాలలోనూ డోర్నకల్ నియోజకవర్గ వారికి మోడల్ స్కూల్ లోనూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు శిక్షణ తరగతుల్లోనే పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తూ అదే రోజు స్వీకరించడం జరుగుతుందన్నారు అందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అఖిలపక్ష పార్టీ ప్రతినిధుల సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఎన్నికల సెక్షన్ తాసిల్దార్ పవన్ కుమార్ బిఆర్ఎస్ మార్నింగ్ వెంకన్న కాంగ్రెస్ సురేష్ బిజెపి ఆకుల శ్రీనివాస్ పల్లె సందీప్ టిడిపి వి రామారావు బీఎస్పీ ఈ ఉపేందర్ సిపిఐ సందీప్ పెరుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 19న ప్రియాంక గాంధీ రోడ్ షోను జయప్రదం చేయండి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి

**గార్ల, నవంబర్ 15 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 19న జాతీయ కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ రోడ్ షోను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి ముద్దుబిడ్డ కోరం కనుకయ్య విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 19న మధ్యాహ్నం 2గంటలకు గార్ల మండలంలో జరిగే రోడ్ షోలో అత్యధికంగా పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండల అధ్యక్షులు దనియకుల రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డు పథకం మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిర ఇండ్లు, యువ వికాసం చేయూత పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం నెలకు రూ 25 వేల గౌరవ పెన్షన్ అందజేస్తామన్నారు. మొదటి ఏడాదిలోని 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ బ్యాక్లాగ్



పోస్టుల భర్తీ ప్రతి ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రూ 2 లక్షల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ రైతు భరోసా పథకం అమలు చేస్తామన్నారు, 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యూత్ కి ఎలక్ట్రిక్ స్కూటర్ అందచేస్తామన్నారు. ఈ రోడ్ షోలో రాష్ట్ర నేతలు రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క పాల్గొంటారని పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ వెంకట్ లాల్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మి, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కంకర అయ్యప్ప రెడ్డి శంషాద్ బేగం, తాళ్లపల్లి కృష్ణ గౌడ్. విక్కీ. కోల కుమార్ గౌడ్, బాపనపల్లి సుందర్, భూక్య నాగేశ్వరరావు. కరెంటు శ్రీను, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు గడ్డపై బిఎస్పి జెండా ఎగరవేస్తాం

## బిఎస్పి అభ్యర్థి ప్రతాప్

**గార్ల, నవంబర్ 15 (మనం న్యూస్) :** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు గడ్డపై బీఎస్పీ నీలి రంగు జెండాను ఎగరవేస్తామని ఇల్లెందు నియోజకవర్గ బిఎస్పి పార్టీ అభ్యర్థి బాధావత్ ప్రతాప్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లెందు నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి బాదావత్ ప్రతాప్ బుధవారం గార్ల పట్టణంలో భారీ ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో బీఎస్పీ పార్టీని గెలిపిస్తే తెలంగాణలో నిరుద్యోగ యువతకు 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మండల, పట్టణ కేంద్రాలలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు పొందడానికి కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచిత శిక్షణ ఇస్తామని ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం భూమి కేటాయిస్తామని అన్నారు. నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి రెండు నెలల్లో ఇంటి నిర్మాణం చేయిస్తామని, ప్రతి మండలానికి మోడల్ స్కూలు, నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ స్కూల్, ప్రతి జిల్లాకు యూనివర్సిటీలు ఏర్పాటు చేసి ఉచిత విద్య అందిస్తామన్నారు. ప్రతి మండల కేంద్రంలో కార్పోరేట్ స్థాయి వైద్యశాలలు నిర్మించి ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. పెండింగ్ లో ఉన్న వేతన సవరణ వెంటనే అమలు చేస్తామని, ధరణి పోర్టల్ రద్దు చేస్తామని, పోడు, అసైన్ భూములకు పట్టాలిస్తామని, వృద్ధులకు ప్రతినెల 5000 రూపాయల పెన్షన్ అందిస్తామని



అన్నారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ,సీతారామ ప్రాజెక్టు నీటిని బయ్యారం పెద్ద చెరువుకు అనుసంధానం చేసి బయ్యారం పెద్ద చెరువుని రిజర్వాయర్ గా మార్చి వేల ఎకరాలకు నీరు అందిస్తామని అన్నారు. గార్ల మండలంలో ఉన్న మేజర్ సమస్యలైన గార్ల రామపురం మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం ,అంజనాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పునఃనిర్మాణం, గార్ల మంచినీటి శుద్ధి కేంద్రం పునః నిర్మాణం చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఇప్పటికైన ప్రజలు అలోచించుకొని నిజాయితి నిబద్ధతతో పనిచేస్తున్న బిఎస్పి అభ్యర్థి అయిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతాప్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి ఇల్లందు నియోజకవర్గ అద్యక్షులు అజ్మీర వెంకన్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఎస్పి ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాస్, నాయకులు కాంతారావు, గోపీనాథ్, మల్లేష్, సిధాకర్, నరేష్ భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి



**మహబూబాబాద్, నవంబర్ 15 (మనం న్యూస్) :** జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఆరోగ్యమే మహాభాగ్యం అనె నినాదంతో స్థాపితమైన అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ నిర్ణయం ప్రకారం అధ్యక్షులు భూక్య బాలునాయక్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు ప్రజాస్వామ్యంలో పద్ధతిలో జరగబోయే ఎన్నికలలో ప్రజలందరూ తమ జన్మ హక్కు వజ్రాయుధమైన ఓటును అందరూ తప్పకుండా వినియోగించి బాధ్యత గల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలనే ఉద్దేశంతో ఓటరు చైతన్య ర్యాలీని నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తమ జన్మ హక్కు రాజ్యాంగబద్ధంగా ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే వజ్రాయుధాన్ని అమ్ముకోకుండా నమ్ముకొని బాధ్యత గల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిందిగా వాకర్స్ పిలుపునిచ్చారు.. వాకర్స్ అందరూ ప్రజాస్వామ్యంలో ఉన్నాము కాబట్టి సామాజిక బాధ్యతగా ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో పాటు ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం అని నినాదంతో వాకింగ్ చేస్తూ గూడూరు ఫారెస్ట్ ఆఫీస్ నుండి శివాలయం, గొల్లగూడెం మీదుగా చంద్రు గూడెం, నుండి మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ తీసి ఓటర్ మహాశయులు 100% ఓటింగ్ లో పాల్గొన్నప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని నినదించారు. ఈ కార్యక్రమంలో గౌరవ వాకర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

# ఉద్యోగులతో స్వీప్ ప్రచార కార్యక్రమం బైక్ ర్యాలీ ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక




**మహబూబాబాద్, నవంబర్ 15 (మనం ప్రతినిధి) :** భారత్ ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ప్రభుత్వ ఉద్యోగులతో ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య ఆధ్వర్యంలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ కాంప్లెక్స్ నుండి ఉద్యోగులందరూ తమ బైకులపై అండర్ బ్రిడ్జి మీదుగా కోర్టు వరకు అనంతరం అండర్ బ్రిడ్జి నుండి బస్టాండ్ మీదుగా నర్సంపేట బైపాస్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి పై నుండి ఐడిఓసికి చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని ప్ల కార్డులను ద్విచక్ర వాహనానికి తగిలించుకొని ప్రచారం చేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ టి యు-టీఎస్) సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

## నూతన అధ్యక్షుడిగా కొరవి సుధాకరా చారి



**తొర్రూరు, నవంబర్ 15 (మనం న్యూస్) :** రాష్ట్రోపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని బుధవారం తొర్రూరు పట్టణంలోని హైస్కూల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో 2023- 25 సంవత్సరమునకు ఎస్ టి యు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఎన్నికల అధికారిగా భూపాలపల్లి ప్రధాన కార్యదర్శి కే. ప్రవీణ్ కుమార్ మరియు ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి ఎస్. కృష్ణయ్య హాజరైనారు. ఈ నూతన కమిటీ అధ్యక్షులుగా కొరవి సుధాకరా చారి, ప్రధాన కార్యదర్శిగా జి. యాకూబ్ రెడ్డి , అసోసియేట్ అధ్యక్షులు జి .యాకయ్య, టి. చంద్ర ప్రకాష్, ఉపాధ్యక్షులు డి.చంద్రమౌళి, మహిళా ఉపాధ్యక్షురాలు కే. శకుంతల, కార్యదర్శులు బి. సంపత్ కుమార్,ఈ. ఏకాంబ్రచారి, ఆర్థిక కార్యదర్శి ప్రభాకర్ రావు , సభ్యులు బి హరికృష్ణ చారి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సుధాకరచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు బకాయిపడ్డ డి ఎ ను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ బాధ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.